VISALAANDHRA VIJAYAWADA Phone No. 876

4 పేజీలు ఒక అణా రిజిస్టర్డు నెం A 193

మైసూరు ఆయుర్వేద విద్యార్థుల నిరాహారదీక్ష

మైసూరు, సెప్టెంబరు 10

విద్యా విధానాన్ని సక్రమపరచాలని కోరుతూ ఆగస్టు 20 నుంచి సమ్మెజేస్తున్న మైసూరు ఆయుర్వేద యూనానీ కళాశాల విద్యార్థులు నిన్నటినుంచి నిరాహారదీక్ష పూనారు. కళాశాలముందు విద్యార్థులూ విద్యార్థినులూ నిన్నటినుంచి కదలకుండా కూర్చున్నారు కూడా.

విశాలాంధ్ర

705772

సంపుటి 5 ★ విజయవాడ: మంగళవారం సెప్టెంబరు 11, 1956 ★ సంచిక 202

లండనుకు మెంజిస్ పయనం

సైగోన్, సెప్టెంబరు 10

ఆస్ట్రేలియా ప్రధాని మెంజిస్ నేడు విమానంద్వారా ఇక్కడ నుంచి లండన్‌కు బయలుదేరారు. సూయెజ్ సమస్యపై తమ చర్చలు విఫలమైనట్లు ఆయన లండన్‌లో తెలియపరుస్తారు.

జిల్లాబోర్డుల స్పెషలాఫీసర్ల పదవి మరొక ఏడాది పొడిగింపు

వచ్చే శాసనసభలో బిల్లు ప్రతిపాదించడానికి ఆంధ్ర మంత్రివర్గ నిర్ణయం

ఆంధ్రప్రదేశ్ శాసనసభ నాయకుని ఎన్నికసమస్య

***

వచ్చేనెలలో కాంగ్రెసు శాసనసభ్యులు సమావేశమవుతారని శ్రీ బూర్గుల ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 10

ఆంధ్ర తెలంగాణా కాంగ్రెసు శాసనసభ్యుల సంయుక్త సమావేశం వచ్చే నెలలో జరుగుతుందని హైదరాబాదు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు ఇక్కడ పత్రికా గోష్ఠిలో నేడు చెప్పారు.

ఈ సమావేశాన్ని తానూ, ఆంధ్ర ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారూ సంయుక్తంగా జరిపిస్తామన్నారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభా నాయకునిగా కొత్తవారిని ఎన్నుకోవలసిన అవసరం వుందా లేదా అని ఈ సమావేశంలో ఆలోచిస్తారన్నారు. కొత్త నాయకుని ఎన్నుకోవలసిన అవసరంగోచరిస్తే, ఆ ఎన్నికకూడ ఈ సమావేశంలోనే జరుగుతుందన్నారు.

ఇప్పుడు సాగుతున్న సంతకాల కార్యక్రమాన్ని గురించి మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా ఇలాంటి కార్యక్రమం అంత వాంఛనీయం కాదని ఆయన అన్నారు.

మరొకప్రశ్నకు జవాబిస్తూఅలాంటి కార్యక్రమం ఇంకా కొనసాగుతున్నదని తననుకొనడంలేదన్నారు.

ఆంధ్రలో వినోద యాత్రా స్థలాలు

అభివృద్ధికి ప్రభుత్వ నిర్ణయం

కర్నూలు, సెప్టెంబరు 10

ఆంధ్రలో వినోదయాత్రా స్థలాలను అభివృద్ధి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇందుకుగాను అమరావతి, సింహాచలం, నాగార్జునకొండ, ఎడ్డిపోతల, శ్రీశైలం, మహానంది, అహోబిలం, లేపాక్షి, పెనుగొండ (అనంతపురం జిల్లా) ట్రావెలర్స్ బంగాళాలనూ, విశ్రాంతి గృహాలనూ నిర్మించడానికీ, ఇప్పుడున్న వాటిని అభివృద్ధి చేయడానికీ పదులక్షల రూపాయలను కేటాయించాలనికూడా మంత్రివర్గం నిశ్చయించింది.

నార్త్‌లైజ్ బ్లాకులుగా కమ్యూనిటీ ప్రాజెక్టుల పరివర్తన

కర్నూలు, సెప్టెంబరు 10

పెద్దాపురం-కాకినాడ కమ్యూనిటీ ప్రాజెక్టులనూ, కడప-కర్నూలు కమ్యూనిటీ ప్రాజెక్టులనూ అక్టోబరు ఒకటవతేదీనుంచి నార్త్‌లైజ్ బ్లాకులుగా విడగొట్టడానికి ఆంధ్ర మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

ఇంగులో పెద్దాపురం-కాకినాడ ప్రాజెక్టును ఎనిమిది బ్లాకులుగానూ, కడప-కర్నూలు ప్రాజెక్టును నాలుగు బ్లాకులుగానూ విడగొడతారు. ఈ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమం పూర్తిఅయిన తర్వాతకూడా వీటిని అక్కడ అలాగే వుంటుంది. వారి పోషణకోసం ప్రభుత్వం ఏడాదికి బ్లాకు ఒక్కంటికి 30 వేలు మంజూరుచేయ నిశ్చయించింది.

జాతీయ విస్తరణకేంద్రాలనుకూడా వాటి కాలపరిమితి ముగిసిన తర్వాత నార్త్‌లైజ్ బ్లాకులుగా విడగొట్టడానికి [illegible]

జమీందారీ రద్దు చట్టానికి సవరణ

కర్నూలు, సెప్టెంబరు 10

సుద్రాను జమీందారీ రద్దుచట్టాలోని 30వ సెక్షనును సవరిస్తూ ఆంధ్ర ప్రభుత్వం వచ్చే శాసనసభ సమావేశంలో ఒక బిల్లు తేవాలని సంకల్పించింది.

దేవాలయ ఈనాములను స్వాధీనం చేసుకొన్నతర్వాత, ఆ దేవాలయాలకు ప్రభుత్వ ఖజానానుంచి తర్జీమా అలవెన్సు ఇవ్వడానికి అనువుగావుంటుంది ఈ సవరణ.

దామోదర లోయ ప్రాజెక్టులనిర్మాణంలో విపరీత దుబారా

ప్రణాళికామంత్రి శ్రీ నందా సమాధానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

దామోదరలోయ ప్రాజెక్టుల నిర్మాణంలో విపరీతమైన దుర్వ్యయం జరిగిందని చెప్పడం వాస్తవమేనని కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీనందా నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఒరిస్సా గవర్నరు శ్రీ కుమారస్వామిరాజా కోయంబత్తూరు ఉపన్యాస సందర్భంలో ఈ దుర్వ్యయాన్ని నిరసించిన విషయం పాఠకులకు విదితమే.

ఈ ఉపన్యాసాన్ని శ్రీ నందా దృష్టికి తీసుకురాగా పై సమాధానం యిచ్చారు. ప్రాజెక్టులకు అవసరంగా సిమెంటు కాంక్రీటులను వాడుతున్నారన్న శ్రీ కుమారస్వామి రాజా విమర్శకు సమాధానం చెబుతూ దక్షిణ భారతదేశంలో రాయి ఎక్కువగా లభించుతుందనీ, గంగానదీ మైదానం దక్షిణ ఉత్తర భాగాలలో రాయిలభించదు గనుక అక్కడ సిమెంటు కాంక్రీటుతోనే డాముల నిర్మాణం చేయవలసి వచ్చిందనీ శ్రీ నందా అన్నారు.

ఆంధ్ర తెలంగాణాలకు కలిసి ముమ్మందు సమగ్రశాసనం చేస్తామని వెల్లడి

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, సెప్టెంబరు 10

జిల్లాబోర్డుల ప్రత్యేకాధికారుల పదవీ కాలాన్ని మరొక్క సంవత్సరం పాటు పొడిగిస్తూ వచ్చే శాసనసభ సమావేశంలో ఒక బిల్లు ప్రవేశపెట్టాలని ఆంధ్రమంత్రివర్గం నిర్ణయించింది.

ఆంధ్ర మంత్రివర్గం నేడు సమావేశమై జిల్లాబోర్డుల సమస్యను చర్చించి కొంతనిర్ణయానికి వచ్చిందని ప్రణాళికామంత్రి శ్రీకళా వెంకట్రావుగారు పత్రికలవారికి తెలియపరిచారు.

ఇటు ఆంధ్ర జిల్లాలలోనూ, అటు తెలంగాణా జిల్లాలలోనూకూడా ఒకే మాదిరి జిల్లాబోర్డులను నెలకొల్పడానికి ప్రభుత్వం సమగ్రమైన బిల్లును తేవాలని సంకల్పించిందనీ, అందుకని ప్రస్తుతానికి ప్రత్యేకాధికారుల పదవీ పరిమితిని మరొక యేడాది పాటు పొడిగించాలని నిర్ణయించిందనీ ఆయన అన్నారు. ఆంధ్ర - తెలంగాణాల సలీశాంతరం పరిస్థితులను పరిశీలించి సమగ్రమైన బిల్లును తెస్తామన్నారు.

ధాకా కాల్పులపై న్యాయ విచారణ

ధాకా, సెప్టెంబరు 9

ఈ నెల 4వ తేదీన ఆకిలియాత్రగా వచ్చిన వారిపై ధాకా పోలీసులు కాల్పులు కాల్చిన ఉదంతాన్ని న్యాయ విచారణకు పెట్టడానికై తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం నిర్ణయించింది.

చనిపోయినవారి కుటుంబాలకూ, గాయపడినవారికీ నష్టపరిహారంకూడా ప్రభుత్వం ఇస్తుందని విద్యాశాఖా మంత్రి అబ్దుల్ మన్సూర్ అహ్మద్ అన్నారు.

పాక్ ప్రచారశాఖ డైరెక్టర్‌పై చర్య

సూయెజ్ విధానంపై అనుచిత వ్యాఖ్య చేశాడని ఆరోపణ

కరాచీ, సెప్టెంబరు 9

మధ్యప్రాచ్యంలో పాకిస్తాన్ ప్రచారశాఖ డైరెక్టరు ఫరీద్ ఎస్. జాఫ్రీ తమ ప్రభుత్వం స్వదేశానికి పిలిపించివేసిందని పాకిస్తాన్ విదేశాంగమంత్రి హమీదుల్ హక్ చౌధురీ నేడొక ప్రకటన చేశారు. సూయెజ్ సమస్యపై పాక్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంగురించి ఆయన నిన్న చేసిన ప్రకటనే అందుకు కారణంగా తెలిపారు.

లండన్ సమావేశంలో పాకిస్తాన్ 18 దేశాల ప్రణాళికకు తలవూపడం ఇతరదేశాల దొంతిడి మూలంగానే జరిగిందని జాఫ్రీ క్రితంలో ఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటన అనుచితమని పాక్ విదేశాంగ కార్యాలయం వ్యాఖ్యానించింది.

నాజర్ మెంజిస్ కమిటీ సంప్రదింపుల వైఫల్యం

పరిస్థితి ప్రమాద భరితంగా వుందని మెంజిస్ వ్యాఖ్య

కైరో, సెప్టెంబరు 9

మెంజిస్‌కమిటీ సభ్యులు నేటిరాత్రి ఈజిప్టు అధ్యక్షుడు కర్నల్ నాజర్‌ను కలుసుకొని సూయెజ్ సమస్యలపై తుది పర్యాయం సంభాషణలు జరిపారు. ఈ సమావేశం 25 నిముషాలకన్న తక్కువకాలమే జరిగింది.

సమావేశం ముంచి బయటకు వస్తూనే మెంజిస్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ "పరిస్థితి ప్రమాద భరితంగానేవుంది." అన్నారు. అంతకన్న ఆయన వ్యాఖ్యానం చెయ్యలేదు.

మెంజిస్ పత్రికా విలేఖరులతో నిందుగుడుతూ తమ సంఘంలో అభిప్రాయ భేదాలు ఏర్పడినమాట నిజంకాదన్నాడు.

ఈజిప్టు ప్రభుత్వం తమ్ము చాలా మర్యాద చేసిందని ఆయన అన్నారు.

అనవసరమైన ఊహాగానాలకూ, వ్యర్థవాదాలకూ అవకాశం లేకుండా చేసేటందుకై ఉభయపక్షాలూ తమ తమ అభిప్రాయాలను మెమొరాండం రూపంలో పెట్టారన్నారు.

మెంజిస్ రేపు లండన్ వెడతారు. ఆయనతో అమెరికాసభ్యుడు లాయ్ హెండర్సన్, స్వీడిష్‌సభ్యుడు ఓట్టెక్ ఆస్ డెన్‌లుకూడా వెడతారు.

మిగిలిన ఇథియోపియా, ఇరాన్ సభ్యులు తమ తమ రాజధానులకు వెడతారు.

తాము సాగించిన చర్చలపైఅధ్యక్షుడు నాజర్-మెంజిస్ కమిటీ ఒక సంయుక్త ప్రకటన చేశారు.

సెప్టెంబరు 3వ తేదీనుంచి 9వ తేదీవరకూ జరిగిన ఈ సంప్రదింపులలో మెంజిస్ కమిటీ లండన్ సమావేశంలో పాల్గొన్న 18 దేశాల అభిప్రాయాలను అధ్యక్షుడు నాజర్‌కు చెప్పి, ఆయన అభిప్రాయాలనుకూడా విన్నారని ఆ ప్రకటన తెలుపుకొంది.

ఉభయపక్షాల మెమొరాండాలు

తరువాత మెంజిస్ అధ్యక్షుడు నాజర్‌కూ, నాజర్ మెంజిస్ కమిటీకి పంపిన మెమొరాండంలు ప్రకటించారు.

మెంజిస్ కమిటీ 7వ తేదీన అధ్యక్షుడు నాజర్‌కు ఒక సుదీర్ఘమైన లేఖ పంపారు. దానిలో 18 దేశాల ప్రణాళికను పూర్తిగా వివరిస్తూ ఇల్లా ముగించారు.

"సూయెజ్ కాలువను ఉపయోగించే దేశాలకు సంతృప్తి కలిగించి, ఈజిప్టు హక్కుదాతానికీ, స్వాతంత్ర్యానికీ, స్వత్వానికీ అనుకూలంగా వుండే పద్ధతిలో పరిష్కారంకనిపిస్తే అంతర్జాతీయంగా నేడున్న ఉద్రిక్త పరిస్థితి తొలగుతుంది. అంతర్జాతీయ మనుష్యులకు శాంతియుత పరిష్కారమార్గం లభిస్తుంది.

మేము మీ ముందుంచిన ప్రధాన

(మిగతా 4వ పేజీలో)

దావోదర లోయ ప్రాజెక్టులనిర్మాణంలో విపరీత దుబారా

ప్రణాళికామంత్రి శ్రీ నందా సమాధానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

దామోదరలోయ ప్రాజెక్టుల నిర్మాణంలో విపరీతమైన దుర్వ్యయం జరిగిందని చెప్పడం వాస్తవమేనని కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీనందా నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఒరిస్సా గవర్నరు శ్రీ కుమారస్వామిరాజా కోయంబత్తూరు ఉపన్యాస సందర్భంలో ఈ దుర్వ్యయాన్ని నిరసించిన విషయం పాఠకులకు విదితమే.

ఈ ఉపన్యాసాన్ని శ్రీ నందా దృష్టికి తీసుకురాగా పై సమాధానం యిచ్చారు. ప్రాజెక్టులకు అవసరంగా సిమెంటు కాంక్రీటులను వాడుతున్నారన్న శ్రీ కుమారస్వామి రాజా విమర్శకు సమాధానం చెబుతూ దక్షిణ భారతదేశంలో రాయి ఎక్కువగా లభించుతుందనీ, గంగానదీ మైదానం దక్షిణ ఉత్తర భాగాలలో రాయిలభించదు గనుక అక్కడ సిమెంటు కాంక్రీటుతోనే డాముల నిర్మాణం చేయవలసి వచ్చిందనీ శ్రీ నందా అన్నారు.

రైల్వే గుమాస్తాల కలం సత్యాగ్రహం?

నాగపూర్, సెప్టెంబరు 9

తమ కోర్కెల సాధనకు దేశమంతటాగల రైల్వే గుమాస్తాలు వ్యతీయ పోరాట దశగా కలం సత్యాగ్రహానికి పూనుకోవాలని నేడిక్కడ జరిగిన అఖిలభారత రైల్వే గుమాస్తాల సంఘం జనరల్ కౌన్సిల్ తీర్మానం యిచ్చింది.

రైల్వే గుమాస్తాలలో నూటికి 96 మందికి రు. 80-220 గ్రేడు నిర్ణయించాలని కేంద్ర వేతన నిర్ణాయక సంఘం చేసిన సూచనను అమలుజరపాలని తీర్మానం ప్రధానంగా కోరుతున్నారు.

కలం సత్యాగ్రహానికి దిగకముందు రైల్వే గుమాస్తాలందరు ఐక్యంగావాలని, ప్రజాభిప్రాయాన్ని గూడా తెలుసుకోవాలని సమావేశానికధ్యక్షత వహించిన శ్రీ లంక సుందరం అన్నారు.

పౌర రక్షణశాఖ ఉద్యోగుల సమ్మె ప్రయత్నాలు

పూనా, సెప్టెంబరు 9

సమ్మెనోటీసు యివ్వడానికి సంసిద్ధంగా వుండవలసిందని అఖిలభారత పౌరరక్షణశాఖ వుద్యోగుల సంఘం అధీనస్థ ఘటాలను ఆదేశించింది.

రక్షణశాఖ సమగ్ర ఉత్పత్తి కేంద్రాలనుండి ఉద్యోగులను తీసివేసే విధానాన్ని ప్రభుత్వం అమలు జరిపిన పక్షంలో సమ్మెచేయడానికి ఉద్యోగులసంఘం నిర్ణయించింది.

జపాను దీవుల్లో సుడిగాలి

టోకియో, సెప్టెంబరు 10

జపాన్ దీవులలో న్యూషూదీ విలో గంటకు 140 మైళ్ళ వేగాన వీచిన సుడిగాలి ఫలితంగా వలలు గురు మరణించారనీ, మరో ఇరవయి మంది గాయపడ్డారనీ [illegible] తెలుస్తోంది.

న్యూషూ, ఒకినావా దీవులకుకూడా ఈ సుడిగాలివల్ల గండి కోట్లు ఖరీదు చేసే ఆస్తులు నష్టంవచ్చింది.

హైద్రాబాదులో ప్రభుత్వ భవనాలు

125 లక్షలు వెచ్చించాలని నిర్ణయం

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, సెప్టెంబరు 10

ఆంధ్రప్రదేశ్ రాజధాని హైద్రాబాదులో భవన నిర్మాణం కోసం స్వతీయ ప్రణాళిక మొత్తంలో నుంచి 152 లక్షలను ఖర్చుచేయాలని ఆంధ్ర మంత్రివర్గం నిర్ణయించింది.

ఈ మొత్తం మేరకు ఆయా పద్దులలో కొద్దిగొద్దిగా కోతపెడతారు.

అలాగే తెలంగాణా ద్వితీయ ప్రణాళిక మొత్తంలోంచి హైద్రాబాద్‌లో భవన నిర్మాణం కోసం 76 లక్షలను కేటాయిస్తారు.

ఈ విధంగా మొత్తం ఆంధ్ర తెలంగాణా ద్వితీయప్రణాళికలలోంచి హైద్రాబాదులో భవనాల నిర్మాణానికి గాను మొత్తం 228 లక్షలు వెచ్చిస్తారు.

నీరా తాటిబెల్లం సహకార సంఘాలు

కర్నూలు, సెప్టెంబరు 10

కొత్తగా 50 నీరా తాటిబెల్లం సహకార సంఘాలను స్థాపించాలని ఆంధ్ర మంత్రివర్గంవారు నేడు నిర్ణయించారు. ఇప్పుడున్న తాటిబెల్లం సహకార సంఘాలను తాటిబెల్లం నీరా సహకార సంఘాలుగా మార్చాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

చైనా కమ్యూనిస్టు పార్టీ నిబంధనలలో మార్పులు

టుంగ్ పీ యూ సూచనలు

పెకింగ్, సెప్టెంబరు 9

చైనా కమ్యూనిస్టుపార్టీ నిబంధనావళిలో కొన్నిమార్పులు తెస్తున్నట్లూ సమిష్టి నాయకత్వ నిబంధన, వివిధ స్థాయిలలో ప్రజాతంత్ర పద్ధతులను దృఢపరచడం, ఆ మార్పులలో వున్నట్లు పొలిట్ బ్యూరో సభ్యులు టుంగ్ పీ యూ నేడిక్కడన్నారు.

వచ్చే శనివారం ప్రారంభం కానున్న పార్టీ ఎనిమిదో మహాసభలో నిబంధనావళి మార్పులు ఒక ప్రధాన మయిన విషయం కాబోతున్నాయి.

మరో అణుపరికర పరీక్ష

సోవియట్ వార్తాసంస్థ ప్రకటన

మాస్కో, సెప్టెంబరు 10

నేడు మరొక సోవియట్ అణు పరికరం పరీక్షించబడిందని సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

శాస్త్రీయ పరిశోధన కార్యక్రమ నిర్వహణలో భాగంగా ఈ పరీక్షలు జరుగుతున్నాయనీ, జనావాసాలులేని చోట్ల చాల ఎత్తున జరపబడుతున్నాయనీ [illegible]

ద్రవ్యోల్బణ పరిస్థితుల సరికట్టడానికి స్టెర్లింగ్‌నిల్వలు హెచ్చుగావాడుకోవాలి

రుణగ్రస్త ద్రవ్యవిధాన పలితాలకు రిజర్వుబ్యాంకు సూచించే విరుగుడు: ఆహారధాన్యాల ఉత్పత్తి పెంచాలనికూడా సూచన

1955-56 ఆర్థిక పరిస్థితుల సమీక్ష

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

అభివృద్ధి ప్రణాళికలకు హెచ్చువ్యయం, పారిశ్రామికోత్పత్తి పెరుగుదల, నిస్తరిస్తున్న బ్యాంకు రుణాలు డబ్బు చెలామణీ, జయప్రదమవుతున్న ప్రభుత్వ రుణాలు ఆశాజనకంగా ఉన్న పెట్టుబడుల మార్కెట్ వీటన్నిటితోపాటు ఏకధాటిగా పెరుగుతున్న ధరలు - ఇవి 1956 జూన్ 30వ తేదీతో ముగిసే సంవత్సరంలో భారతదేశ ఆర్థిక పరిస్థితుల ప్రధాన లక్షణాలని రిజర్వుబ్యాంకు సాంవత్సరిక నివేదికలో తెలియజేసింది.

రుణగ్రస్త ద్రవ్య విధానం, హెచ్చురుణ సౌకర్యాల వలన తీవ్రమయ్యే ద్రవ్యోల్బణ పరిస్థితిని ఇస్టర్లింగులోని, మన స్టెర్లింగు నిల్వలను తెచ్చుకోవడంద్వారా పాక్షికంగానైనా అరికట్టవీలవుతుందని సూచించింది.

నివేదికలో ఇంకా ఈ దిగువ వివరాలున్నాయి:

గత అయిదు సంవత్సరాల భారతదేశ ఆర్థిక స్థితిగతులనుబట్టి గణనీయమైన ఆర్థికాభివృద్ధితోబాటు ఆర్థిక సుస్థిరతకూడా నెలకొంటున్నట్టు తేలు తెల్లమవుతూంది.

అభివృద్ధి ప్రణాళికల నిమిత్తం ఖర్చు హెచ్చుతున్నది. పారిశ్రామిక, వ్యవసాయోత్పత్తులు పెరుగుతున్నాయి. విదేశీయ వ్యాపారంలో మిగులు కనపడుతోంది. పారుపు ఉద్యమాలు కూడా బలప్రదంగా సాగుతున్నాయి. ఇందువలన పెట్టుబడి మార్కెట్ కూడా బలపడింది. ద్రవ్య చలామణీ, రుణసౌకర్య విధానాలు కూడా ముందుపట్టిలోద్దేశ్యాలు.

అయితే ఆర్థిక పరిస్థితులు ఎప్పటికప్పుడు పరిశీలించుకూ నియంత్రించవలసిన అభివృద్ధి విషయంలోను, ద్రవ్యచలామణీ, తదితర విషయాలలోను పట్టు బాట్లు చేసుకుంటూండాలి.

ద్వితీయ ప్రణాళికాకాలంలో ప్రభుత్వ రంగంలో 1200 కోట్ల రూపాయల రుణగ్రస్త ద్రవ్యవిధానం, రిజర్వుబ్యాంకు తదితర బ్యాంకులు యిచ్చే హెచ్చురుణ సౌకర్యం- వీటివలన హెచ్చిన ద్రవ్యోల్బణ ఫలితాలను మన స్టెర్లింగ్ నిల్వలను తెచ్చుకోవడం ద్వారా పాక్షికంగా అరికట్ట వీలవుతుంది. అయితే ఉత్పత్తులను ముఖ్యంగా ఆహారధాన్యాల ఉత్పత్తిని సంతృప్తికరంగా పెంచడంద్వారే, అనుకున్న మేరకు పన్నులను విధించి రుణాలను తగ్గించడంద్వారే ఆర్థిక సుస్థితికు ఎక్కువ తీవ్రప్రమాదం వుండదు.

ధాన్యం నిలవలు, గిడ్డంగుల ఏర్పాటు, వ్యవసాయ సరకుల ధరలను నిలకడగా ఉంచేటట్లు చేయడానికి ఎంతగానో తోడ్పడతాయి. విదేశాలనుండి వ్యవసాయ సరకులు దిగుమతి చేసుకోవడం కూడా చాల ముఖ్యమైన విషయం.

పారిశ్రామికోత్పత్తిపెరుగుదల

1955-56 సంవత్సరం మొదటి పదినెలల నివేదిక ప్రకారం క్రితం సంవత్సరం అదేకాలంకంటె నూటికి 8 వంతులు పారిశ్రామిక ఉత్పత్తి పెరిగింది. ఇంచుమించు అన్ని ముఖ్య పరిశ్రమలలో ఇటు ప్రభుత్వరంగంలోను, అటు ప్రైవేటు రంగంలోను కూడా ఈ అభివృద్ధి ఉంది.

ఇటీవల కొలది సంవత్సరాలుగా భారతదేశ పారిశ్రామికోత్పత్తి ఏకధాటిగా పెరుగుతూండటం చాలా ఆశాజనకమైన విషయం. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో తలపెట్టిన పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాలవలన

(మిగతా 2వ పేజీలో)

ప్రయాణ స్వేచ్ఛనే కోరితే పరిష్కారం సులభం

మెంజిస్ నాజర్ చర్చలపై బోర్బా వ్యాఖ్య

జెర్సలేమ్, సెప్టెంబరు 9

[illegible] స్వేచ్ఛకే వారు కోరుతున్నట్లయితే ఏదో పరిష్కారమార్గం లేకపోలేదని నేడు యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ పత్రికా బోర్బా [illegible], నాజర్ చర్చలపై వ్రాస్తూ వ్యాఖ్యానించింది.

మెంజిస్ నాజర్ చర్చలు ఈసమయం మీద ఇంతకన్న విస్తృతమైన అంతర్జాతీయ సమావేశం జరగడానికి దోహదం ఇస్తాయని ఆ పత్రిక వ్రాసింది.

"సూయెజ్ స్వేచ్ఛనిస్తూ వచ్చిన [illegible] వ్యాపారులను [illegible] తీసుకోవడానికి సిద్ధంగా వుంది. అది పరిష్కారానికి మార్గం కాగలదు.

"ఇజ్రాయిల్‌ను కొంకుపు వాజులతో చర్చలకు ప్రయత్నం చేస్తే [illegible] మార్గాలుకుంటున్నాయి" అని బోర్బా వ్రాసింది.

1956 సెప్టెంబరు 11 మంగళవారం
దుర్ముఖినామ సంవత్సర
భాద్రపద శుద్ధ
సప్తమి సా. 5-5
విశాఖ ప. 1-32

విశాలాంధ్ర

మంగళవారం 11-9-56

డల్లెస్ పథకానికి ఈజిప్ట్ నిరాకరణ

సూయజ్ కాల్వపై సామ్రాజ్యవాదుల పెత్తనాన్ని పునః స్థాపించాలనే దురుద్దేశంతో తయారు చేయబడిన డల్లెస్ పథకాన్ని ఈజిప్ట్ అధ్యక్షులు నాజర్ నిరాకరించారు. సూయజ్‌పై ఈజిప్టుకుగల సర్వం సర్వాధికారాన్ని గుర్తించే ప్రతిపాదనను మాత్రమే తాను ఆమోదించగలనని స్పష్టం చేశారు. వారం రోజులుగా కైరోలో జరుగుతున్న చర్చలు విఫలం కావటంతో ఆంగ్లో అమెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు ఆస్ట్రేలియా ప్రధాని అయిన మెంజీస్ లండన్‌కు బయలుదేరారు.

లండన్ సమావేశంలోనే డల్లెస్ పథకానికి తీవ్ర ప్రతిఘటన వచ్చింది. రష్యా, ఇండియా, సింహళం, ఇండోనేషియా ప్రతినిధులు ఈ సామ్రాజ్యవాద పథకాన్ని వ్యతిరేకించారు. సూయజ్ కాలువపై ఈజిప్టుకు గల సర్వం సర్వాధికారాన్ని గుర్తించే భారత పథకాన్ని ఈ నాలుగు రాజ్యాలూ ప్రతిపాదించాయి. ఈజిప్ట్‌పై తక్షణ బల ప్రయోగం చేయాలనే బ్రిటన్ కుతంత్రాలకు లండన్ సమావేశంలో తీవ్ర ప్రతిఘటన రావడంతో సమావేశంలోని చర్చలను నాజర్‌కు తెలియజేయాలనే ఒక తీర్మానం మాత్రంచేసి ఆ సమావేశం ముగిసింది.

శాంతియుతంగా ఈజిప్ట్‌ను బెదరించి లొంగదీసుకోవాలనే దురుద్దేశాన్ని మాత్రం సామ్రాజ్యవాదులు వదలుకోలేదు. డల్లెస్ పథకాన్ని వివరించేందుకు ఒక వైపున మెంజీస్ ప్రతినిధివర్గాన్ని కైరోకు పంపుతూ మరొక వైపున బ్రిటిషు ఫ్రెంచి ప్రభుత్వాలు, సైప్రస్ దీవిలో సైన్య సమీకరణ చేయసాగాయి. బ్రిటన్ తన యుద్ధ నావలను కొన్నిటిని సూయజ్ సమీప ప్రాంతానికి తరలించింది.

బెదరింపులద్వారా ఈజిప్ట్‌ను లొంగదీసుకోవాలనే సామ్రాజ్యవాదుల దుశ్చింతకు, నాజర్ నిరాకరణ మరొక దెంపపెట్టు. కైరో చర్చల అనంతరం విడుదలైన పత్రాలను పరిశీలించినట్లైతే, సూయజ్ సమస్య శాంతియుత పరిష్కారాన్ని నాజర్ ఎంత మనస్ఫూర్తిగా వాంఛిస్తున్నాడో బోధపడగలదు. సూయజ్‌పై కట్టలాన్ని రెచ్చగొట్టటమే సామ్రాజ్యవాదుల ఉద్దేశమని కూడా స్పష్టం కాగలదు.

సూయజ్‌పై ఈజిప్ట్‌కుగల సర్వం సర్వాధికారాన్ని గుర్తించినవుటికీ ఆ కాలువ ప్రాంతంలో శాంతియుత పరిస్థితి లేర్పడగలనని నాజర్ తన సమాధానంలో వివరించారు. అందుకు విరుద్ధంగా తిరిగి ఏదో ఒక పేరుతో సామ్రాజ్యవాదులు అక్కడ తిష్ట వేయాలని ప్రయత్నిస్తే కట్టలం తెప్పవని హెచ్చరించారు. సూయజ్ కాలువలో అన్ని దేశాలూ స్వేచ్ఛగా సంచారం చేసుకునేందుకు, కాలువను సరిదిద్దిన ఖర్చు పోవుంచి, ప్రయాణ సౌకర్యాలను మరింత వృద్ధిచేయటానికి ఈజిప్ట్ బాధ్యతవహిస్తుందని స్పష్టంచేశారు. రాజకీయ కారణాలతో ఏ దేశపు నావలనూ ఈజిప్ట్ ప్రయాణానుమతి నిరాకరించదని హామీఇచ్చారు.

సూయజ్ కాలువలో ప్రస్తుతం జరుగుతున్న వర్తక వ్యాపారాలు స్వేచ్ఛగానూ, ఇంతకు అధికంగానూ జరగాలని వాంఛించే వారికి నాజర్ సమాధానం పూర్తి సంతృప్తి నివ్వగలదు. తాము ఇంత కాలంగా సాగించిన దోపిడీ ఇక సాగదుగదా అని దుఃఖపడే బ్రిటిష్, ఫ్రెంచి సామ్రాజ్యవాదులకు మాత్రం నాజర్ సమాధానం నచ్చకపోవచ్చు.

సూయజ్ సమస్యపై బల ప్రయోగం చేయాలనే బ్రిటిషు ఫ్రెంచి ప్రభుత్వాల యత్నాలకు, ఆ దేశాల ప్రజలనుండి సైతం తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. అరబ్ ఆసియా దేశాలు, సోషలిస్టు దేశాలూ ఈజిప్టు చర్యను దృఢంగా బలపరుస్తున్నాయి. కనుక సూయజ్ సమస్యపై సామ్రాజ్యవాదులు బల ప్రయోగానికి పూనుకుంటే అది చాలా సాహసచర్య కాగలదు. అలాకాక, శాంతియుతంగా పరిష్కరించాలంటే డల్లెస్ పథకాన్ని బుట్టదాఖలుచేసి, భారత ప్రతినిధి శ్రీ కృష్ణమీనన్ ప్రతిపాదించిన పథకంపై తిరిగి చర్చలుసాగించడం అవసరం.

ఇంగ్లీషుపై కొత్త ప్రతిపాదన

పార్లమెంటు హిందీ సంఘం నిరసన

న్యూఢిల్లీ సెప్టెంబరు 8

సెకండరీ స్కూళ్ళల్లో ఇంగ్లీషును నిర్బంధం బోధించాలంటే విశ్వవిద్యాలయాల్లో బోధనా భాషగా ఇంగ్లీషే వుండాలంటూ ఇటీవల రాష్ట్ర విద్యా మంత్రుల సమావేశం చేసిన తీర్మానాన్ని పార్లమెంటు హిందీ సంఘం కార్యవర్గం తీవ్రంగా వ్యతిరేకించింది.

ఆ తీర్మానం రాజ్యాంగంలో నిర్దేశించబడిన ఆశయానికి పూర్తిగా విరుద్ధమేగాక, ప్రమాదంతో కూడుకున్నదని కార్యవర్గం పేర్కొన్నది.

రాష్ట్ర విద్యామంత్రుల సమావేశ తీర్మానాలను చర్చించిన తరువాత పార్లమెంటు హిందీసంఘ కార్యవర్గం ఏకగ్రీవంగా చేసిన తీర్మానంలో యిలా వుంది:

రాజభాషాకమిషన్ చేసిన సిఫారుసులను పరిశీలించకుండానే హిందీ, తదితరభారతీయ భాషలను గురించీ, ఇంగ్లీషు స్థానాన్ని గురించీ కొత్త ప్రతిపాదనలు చేయడం రాజ్యాంగ విరుద్ధమేగాక, సవ్యమైనపద్ధతే కాదు.

ఇంగ్లీషుభాషా బోధనకు తగిన ఆర్థికాలు కల్పించడం అవసరమే. కాని ఇంగ్లీషును నిర్బంధం చేయాలనడం, దానిని బోధనా భాషగా విశ్వవిద్యాలయాల్లో కొనసాగించాలనడం పొరపాటు. అలా చేయడం దేశాభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుంది.

స్వాతంత్ర్యం వచ్చినతర్వాత చాల విశ్వ విద్యాలయాలు హిందీ, తదితర భారతీయభాషలను బోధనా భాషగా స్వీకరించాయి. కొత్తగా తీసుకొనబోయే యీ నిర్ణయ ఆ విశ్వ విద్యాలయాల అభివృద్ధిని నిరోధిస్తాయి.

అంతేకాదు; ఈ కొత్త ప్రతిపాదనలు సెకండరీ విద్యాకమిషన్ సిఫారుసులకూ, యూనివర్శిటీకమిషన్ సిఫారుసులకూ విరుద్ధమయినవి.

శాస్త్రీయ గ్రంథాలు త్వరితగతిని నేడు హిందీలోనూ, తదితర భారతీయ భాషల్లోనూ ప్రచురించబడుతున్నాయి. భారతీయ భాషల్లో విద్యా బోధన జరుగుతున్నకొద్దీ శాస్త్రీయగ్రంథాలు కూడా మన భాషల్లో తయారుకావడం సహజం.

ఇంగ్లీషు బోధనా భాషగా వున్నకాలం భారతీయ భాషలు అభివృద్ధి చెందవు.

వ్యాఖ్యలు-విమర్శలు

"భారతదేశంలో అత్యంత భాగ్యవంతులకు పేదవారికి మధ్యనున్న తారతమ్యాన్ని మనం సహజంగా అసహ్యించుకుంటాం. హృదయం గలవారెవరైనా ఆ విషయం బాధపెడుతుంది. ఇతర సంగతు లెలావున్నా అందులో మొదటి తనముంది. అందుచేత ఈ తారతమ్యాలను తొలగించే దృష్టిమనకు వుండాలి"

అని ప్రధాని నెహ్రూ లోక్‌సభలో పంచవర్ష ప్రణాళికపై చర్చలో పాల్గొంటూ సెలవిచ్చారు. చక్కని భావాలను ఉదాత్తమైన భాషలో చెప్పారనిపించుతుంది. ఐతే అదే వుపన్యాసాన్ని కొనసాగించుతూ యింకా యిలా అన్నారు:

"సోషలిజమంటే దారిద్ర్యాన్ని అందరికీ సమంగా పంచడం కాదు; సమృద్ధమైన జీవితం గడపడంలో సమానత్వం కాదు."

"పెట్టుబడి దారులను బొర్రపొట్టలున్న వారినిగా చిత్రించడం అపహాస్యంగాను, కుత్సితంగాను, చిలిపితనంగాను వుంటుంది. ఐతే సమాజానికి శత్రువులైన పెట్టుబడిదారులు కొందరుండవచ్చు; అక్రమంగా ప్రవర్తించిన పరిశ్రమల యజమానులు కొందరుండవచ్చు"

ఈ మాటల్ని సెలవిచ్చిందికూడా నెహ్రూ పండితులే. ఒకే వుపన్యాసంలో భాగ్యవంతులు - బీదల మధ్య విపరీతమైన తారతమ్యముందని అంగీకరించి, దాన్ని తొలగించాలని చెప్పడంతోపాటు, దారిద్ర్యాన్ని సమానంగా పంచాలని ఎవరో అంటున్నట్లు ఆక్షేపించి అలా సాధ్యంకాదని హితోపదేశాలు చేయడం నెహ్రూపండితునికే తగిపోయింది.

దారిద్ర్యాన్ని పంచమని ఎవరూ కోరడంలేదు. ఆదాయాల్లోవున్న తారతమ్యాన్ని తగ్గించాలని మాత్రమే అందరూ కోరుతున్నారు. ఉదాహరణకు ప్లానింగ్ కమిషన్ చర్చలలో వ్యక్తుల ఆదాయాలను ఏడాదికి 30 వేలకు పరిమితం చేయాలని మాత్రమే శ్రేయోభిలాషులు కోరుతున్న ఆర్థిక నిపుణులు సూచించారు. మన దేశంలో వ్యక్తి ఆదాయం సగటున ఏడాదికి రు. 281 మాత్రమే వుందని ప్లానింగ్ కమిషన్ లెక్కలే చెబుతున్నాయి. అలాంటిపుడు వ్యక్తి ఆదాయాన్ని 30 వేలకు పరిమితం చేయాలనడం, దారిద్ర్యాన్ని సమంగా పంచడమెలా అవుతుంది? తలసరి సగటుఆదాయానికి 110 రెట్లు భాగ్యవంతులు పొందేటందుకు అవకాశం వుందికదా?

పండితుని వాదన సహేతుకమూ కాదు: తాను వెల్లడించిన మహోన్నత భావాలకు అనుగుణమూ కాదు. అదే వుపన్యాసంలో శ్రీ వారు మార్క్సు సిద్ధాంతాలు వాతిబడి పోయాయన్నారు. అదెలాఉన్నా, పండితుని వుపన్యాసం ప్రభుత్వభాగంలోని ఉత్తమాశయాలు మాత్రం రెండో భాగం వచ్చేటప్పటికి పాతిబడి పోయాయనేది ఎట్టం.

♦ ♦ ♦

సుప్రసిద్ధ రచయిత, దేశభక్తుడు అయిన పండిత సుందరలాల్ విజయవాడలో ఉపన్యసించుతూ, కాంగ్రెసు ప్రభుత్వం ఒకవైపున సోషలిస్టు తరహా సమాజ నిర్మాణం తమ ఆశయమని ప్రకటించుతున్నా, ఆచరణలో పాశ్చాత్యదేశాల పెట్టుబడిదారీ ఆర్థిక విధానాన్నే అనుకరించుతూందని విమర్శించారు. అందు కుదాహరణంగా వారిలా అన్నారు.

"గత ఎనిమిదేళ్లలో ధనవంతులు మరింత భాగ్యవంతులయ్యారు; బీదవారు మరింత బీదలయ్యారు: పోలీసు జులుం పెరిగింది; పుర్యోగులలో లంచగొండితనం పెరిగింది. ప్రణాళికలు వేస్తున్నా నిరుద్యోగం పెరుగుతోంది."

అని నిరూపించారు. దీన్నుంచి బయటపడాలంటే అన్నిపార్టీల దేశభక్తుల ఆమోదంపొందిన సమిష్టిజాతీయ పునర్నిర్మాణ కార్యక్రమం కావాలన్నారు. వైనా ప్రజారిపబ్లిక్‌లో 14 పార్టీల నాయకులు, కార్యకర్తలు మావోసీటుంగ్ ఆధ్వర్యాన సమావేశమయి, జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమం ఎలా రూపొందించుకున్నారో వివరించారు భారతదేశంలోకూడ అలాటిసమావేశంజరిపి, సమిష్టి కార్యక్రమం రూపొందించుకోవాలని కాంగ్రెసు నాయకులను హెచ్చరించారు.

లోక్‌సభలో ప్రణాళికపై చర్చలకు సమాధానమిస్తూ ప్లానింగుమంత్రి శ్రీ నందా ఇలా అన్నారు:—

"ఇంత గొప్ప ప్రణాళికను జయప్రదం చేయడానికి దేశంలోని ఏ ఒకపార్టీకి శాపాతు లేదు. అన్ని పార్టీలు, అందరు ప్రజలూ సహకరించి దేశ ప్రణాళికలు జయప్రదం చేయగలుగుతాము.

శ్రీ నందా చక్కని ఆశయాలను వెల్లడించారు. కాని ఆచరణలో కాంగ్రెసు నాయకుడు సమస్యలు ప్రణాళికా నిర్వహణను తమకుతోచినట్లు సాధ్యమైనంగా ఎంచుకున్నారు. ఇతరుల సహకారాన్ని ఆహ్వానించేటంటే తమపక్షం వారితో స్థానిక సలహా సంఘాలను నింపడానికి తాపత్రయపడుతున్నారు ఈ ఒంటెద్దు విధానాన్ని పాలకవర్గ పార్టీ విడనాడినపుడే ద్వితీయ ప్రణాళికకు అన్నిపార్టీల సహకారం లభించుతుంది ప్రజలంతా వుత్సాహంతో పాల్గొని ప్రణాళికను జయప్రదం చేయగలుగుతారు.

పత్రికా రచయితల పోటీ సంఘాలు

ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల సంఘ కార్యవర్గ నిరసన

విజయవాడ, సెప్టెంబరు 9

దక్షిణభారత పత్రికా రచయితల సమాఖ్యవారు భారత పత్రికా రచయితల సంఘం అనే పేరుతో ఒక పోటీ సంఘాన్ని నెలకొల్పడానికి చేస్తున్న ప్రయత్నాన్ని నిరసిస్తూ నేడు ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల సంఘ కార్యవర్గంవారు ఒక తీర్మానం చేశారు.

కార్యవర్గంవారు నేటిమధ్యాహ్నం రెండుగంటలకు శ్రీమంగళంపల్లి చంద్రశేఖరంగారి అధ్యక్షతన సమావేశమయారు.

పేతన నిర్ణాయకసంఘానికి ఆంధ్ర పత్రికా రచయితల తరఫున నివేదిక సమర్పించేందుకు శ్రీ మంగళంపల్లి చంద్రశేఖరం, బి. సోమయాజులు, ఎం. ఫణిభూషణరావు, జి. సుబ్బారావు, ఎం. హనుమంతరావుగార్లతో ఒక ఉపసంఘాన్ని నియమించారు.

దక్షిణభారత పత్రికా రచయితల సమాఖ్యవారు ఒకపోటీ వర్కింగు జర్నలిస్టుల సంఘాన్ని నెలకొల్పడానికి చేస్తున్న ప్రయత్నాలకు విచారం తెలుపుతూ ఇలాంటి ప్రయత్నంవల్ల పత్రికా రచయితలసంఘం పటిష్టమవడానికి మారుదుర్బలమవుతుందని తీర్మానించారు ఇంతకుముందేవున్నమద్రాస్ పత్రికా రచయితల సంఘంలో కొత్తగా ఏర్పరచవలసిన ఈ సంఘాన్ని విలీనంచేయాలనీ అందుకు ఉభయతెగల ప్రయత్నం చేయాలనీ ఆ తీర్మానంలో కోరారు.

పోటీ సంఘనిర్మాణం పట్ల నిరసన తెల్పవలసిందిగా పత్రికా రచయితలందరికీ విజ్ఞప్తి చేశారు.

శంకుస్థాపనలపై వెగటుపుట్టిన మంత్రులు

గుంటూరు, సెప్టెంబరు 9

ఆంధ్రమంత్రులకుశంకుస్థాపనలపై వెగటు పుట్టిందనీ ఇటువైపున ఏశంకుస్థాపనకు పిలిచినా వారు రారనీ సహకార మంత్రి సంజీవయ్యగారు గుంటూరు సహకారపాలనసంఘంవారు నిన్న ఏర్పరచిన సభలో ప్రసంగిస్తూ చెప్పారు. మంత్రులు శంకుస్థాపన చేసినఅనేకభవనాలకుఅసలుపునాదులు కూడా లేవలేదనీ కొన్నిచోట్ల శంకుస్థాపనాశిలుకూడా అమర్చలేకుండా పోయాయనీ ఆయన అన్నారు. భవన నిర్మాణం పూర్తయినతర్వాత ప్రారంభోత్సవానికి కాలమిస్తే మంత్రులు వస్తారన్నారు.

లోక్‌సభలో వాయిదా తీర్మానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

కలకత్తా రేవులో అసిస్టెంటు హార్బరు మాస్టర్ల రాజీనామాలవల్ల ఏర్పడ్డ పరిస్థితిని చర్చించడానికై, నిన్న లోక్‌సభలో రెండు వాయిదా తీర్మానాలు రాగా వాటిని స్పీకర్ త్రోసిపుచ్చారు.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ సమస్యనుగురించి వివరిస్తూ, అసిస్టెంట్ హార్బర్ మాస్టర్లు కార్మికులు కాదనీ, వారు సెలకు 1200 రూపాయలకు మించి జీతం తీసుకునే ఆఫీసర్లనీ అన్నారు. సాంకేతిక నిబ్బంది మనకు తక్కువగా వున్నందున వారు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని చూస్తున్నారన్నారు. వారి అక్రమమైన వైఖరికి ప్రభుత్వం తలవొగ్గబోదన్నారు. అవసరమైతే వారిపై లీగల్ చర్య తీసుకుంటామన్నారు.

హైద్రాబాదు కార్మికుల సమ్మె

అనుచితమని ప్రభుత్వ ప్రకటన

హైద్రాబాదు, సెప్టెంబరు 9

హైద్రాబాదు రాష్ట్ర రవాణా సంఘంవారూ, హైద్రాబాదు ట్రేడ్ యూనియన్ కాంగ్రెసువారూ సర్వీసు రాష్ట్ర విభజన సమయంలో సమ్మె జేయ సంకల్పించడం కందరగోళ పరిస్థితులను సృష్టించడానికేనని హైద్రాబాదు ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

హిందూ మజ్దూర్ సంఘం ఆధ్వర్యాన గల 17 వేలమంది కార్మికులు సెప్టెంబరు 19 నుంచీ కాలనియమం లేకుండా సమ్మెచేయ సంకల్పించారు. అలాగే హైద్రాబాదు ట్రేడుయూనియన్ కాంగ్రెసు ఆధ్వర్యాన గల 10 వేలమంది కార్మికులు సెప్టెంబరు 17 నుంచి ఆతర్వాత కాని సమ్మె ప్రారంభించ సంకల్పించారు.

ఈ సమ్మెలవల్ల రాష్ట్రంలోని స్థానికసంస్థల కార్యకలాపాలు, జవుళి మిల్లులు, విద్యుచ్ఛక్తి, మంచినీటి సరఫరా, మలేరియా, డ్రైయినేజీమున్నగు శాఖలు బందు అయిపోతాయి.

మీరు సమ్మె చేయడానికి యించుకొన్న తరుణం చాలా అనుచితంగా వుందని ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొంది.

మీరు తమ జీతంలో నూటికి 50 వంతుల హెచ్చింపును, కరువుబత్తెంగా 125 వంతుల హెచ్చింపును కోరుతున్నారని ప్రభుత్వం పేర్కొంది. పారిశ్రామికంగా బాగా వృద్ధిపొందిన ఇరుగు పొరుగు రాష్ట్రాలలో కూడా ఇంత ఎక్కువ జీతాలు లేవనీ, కాగా రాష్ట్రం విడిపోతోంది కనుక పరిసర రాష్ట్రాలను దృష్టిలో వుంచుకొని జీతాలు పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించిందనీ కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్ర బస్సు ప్రయాణీకుల సంఘం

గుంటూరు, సెప్టెంబరు 9

ఆంధ్ర బస్సు ప్రయాణీకుల సంఘ సమావేశానికి ఆంధ్రసహకార మంత్రి శ్రీ సంజీవయ్యగారు నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు. హైద్రాబాదు మాజీమంత్రి శ్రీ బెల్లాన్ చంద్రరాజుగారు అధ్యక్షతన వహించారు. ఆ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ సోషలిజాన్ని సంస్థలు సాధించగలవు కాని ఎంత గొప్పవారైనా వ్యక్తులు సాధించలేరన్నారు.

రోడ్డు రవాణాను జాతీయం చేయడం అవసరమనీ, ఈవిషయంలో హైద్రాబాదు ఇతరరాష్ట్రాలకు మార్గదర్శకంగా వుండనీ చెప్పారు.

జమ్మూ - శ్రీనగర్ల మధ్య సొరంగ మార్గం

శ్రీనగర్, సెప్టెంబరు 9

జమ్మూ-శ్రీనగర్ల మధ్య బనిహాల్ కనుమవద్ద నిర్మిస్తున్న సొరంగ మార్గాన్ని తొలవటం నేటితో ముగిసింది.

ఈ సొరంగమార్గం మైలున్నర పొడవుంది. ఇది 1958 నాటికి పూర్తి అవుతుంది.

బనిహాల్‌కనుమ ఎత్తు 8,989 అడుగులు. ఇక్కడ ఏడాదికి నాలుగు నెల్లు మంచు పేరుకొని, మోటార్లు నడవవు. ఈ సొరంగ మార్గంవల్ల ఇక అలాంటి అడ్డంకి వుండదు.

ప్రపంచంలోని మొదటి ఐదారు సొరంగ మార్గాలలోను ఇదొకటిగా లెక్కకు వస్తుంది.

పెరంబూరు ఫ్యాక్టరీలో 40 మంది స్విస్ ఇంజనీర్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

పెరంబూరు రైలుపెట్టెల కర్మాగారంలో ఇప్పుడు 40 మంది స్విస్ ఇంజనీర్లు పనిచేస్తున్నారని రైల్వే మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు లోక్‌సభ ప్రశ్నసమయంలో చెప్పారు.

తయారుఅయిన రైలు పెట్టెలలో లెంచీలు వగైరాలు అమర్చడంకోసం ఫ్యాక్టరీకి అనుబంధంగా ఒక చిన్న కార్ఖానాకూడా నెలకొల్పుతామని ఆయన చెప్పారు.

వస్తూత్పత్తిని మించి నోట్లముమ్మరం

(1 వ పేజీ తరువాయి)

ఈ ఉత్పత్తి అభివృద్ధి మరింతగా కొనసాగుతున్నది.

1953-54 తరువాత వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదల అంతగాలేదు. 1960 - 61 నాటికి 8 కోట్ల 15 లక్షల టన్నుల ఆహారధాన్యాలపండించాలని ఇటీవల జరిగిన రాష్ట్ర వ్యవసాయ మంత్రుల సభలో నిర్ణయించి అందనాలను సవరించారు. ఈ ఉత్పత్తి సాధించితే ఇప్పుడు జరికిన 6 కోట్ల 50 లక్షల టన్నుల ఉత్పత్తికంటె 25% ఎక్కువఅవుతుందన్న మాట. ద్వితీయ ప్రణాళికలో మొట్ట మొదట నూటికి 15 వంతుల పెంపుదల మాత్రమే అందనాలేశారు. ఇప్పుడు సవరించిన ప్రకారం 25% అదనపు ఉత్పత్తి సాధించితే రుణగ్రస్త ద్రవ్య విధానంవలన ఏర్పడే ద్రవ్యోల్బణ పరిస్థితులను అరికట్టి ఆర్థిక సుస్థిరత్వాన్ని నెలకొల్పడానికి వీలవుతుంది.

ధరల పెరుగుదల

ఈసంవత్సర కాలంలో ధరలు నిరంతరాయంగా పెరుగుతూవచ్చాయి. గత సంవత్సరం టోకుధరలు 10% తగ్గితే ఈసంవత్సరం 16. 7% పెగాయి.

అయితే ఈ పెరుగుదల ఒకే విధంగాలేదు. సాధారణంగాను జరగలేదు. ముఖ్యంగా వ్యవసాయ సరకుల ధరలు, కొంతవరకు యంత్రాలలో తయారైన సరకుల ధరలు పెరిగాయి. పారిశ్రామిక వస్తువుల ధరలు ఇంచుమించు నిలకడగా ఉన్నాయి. గత సంవత్సరంలో ఏ వ్యవసాయ సరకుల ధరలైతే ఎక్కువగా పడిపోయాయో సర్దా వాటి ధరలే ఈసంవత్సరం పెరిగినందున తగిన మేరకు పెరిగినట్లు కొంతవరకు చెప్పవచ్చు. కాని ఈ సంవత్సరం ధరలు పెరగడానికి ముఖ్యకారణం 1955-56 లో వ్యవసాయ సరకుల ఉత్పత్తి, ముఖ్యంగా ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గిపోయింది. ఇదేసంవత్సరంలో కొన్ని వ్యవసాయ సరకులను ఎక్కువగా ఎగుమతిచేశారు. పెట్టుబడివ్యయం ఎక్కువై ఆదాయాలు పెరిగి డిమాండుకూడా కొంత పెరిగింది.

దీర్ఘకాల దృష్టితో చూసినప్పుడు అభివృద్ధి ప్రణాళిక నిమిత్తం ఖర్చు అయ్యేడబ్బులోకొంతభాగం రుణగ్రస్త ద్రవ్య విధానంద్వారా సమకూర్చుతూండడంవల్ల ధరలు పెరిగే అవకాశం ఉంది. అయితే వ్యవసాయ పారిశ్రామికోత్పత్తులను పెంచడంద్వారానే ఈ ధరల పెరుగుదలను అరికట్టే సాధ్యమవుతుంది. విదేశాలనుండి ఆహారధాన్యాలను దిగుమతి చేయడంకూడా చాలా ముఖ్యం.

ద్రవ్య చెలామణీ

గత సంవత్సరంవరకు రు. 1971 కోట్లు ధనం చెలామణీలోవుంది. ఈ సంవత్సరం 10.8% హెచ్చింది అనగా మరొక రు. 214 కోట్లు అదనంగా హెచ్చింది. ఇప్పుడు రు. 2191 కోట్లు చెలామణీలో ఉంది.

1951 ఏప్రిల్ నుండి 1956 మార్చి వరకు గల ప్రథమ పంచవర్ష ప్రణాళిక కాలంలో హెచ్చిన మొత్తం ద్రవ్య చెలామణీలో అయిదింట నాల్గు పాళ్లు ప్రభుత్వం అవలంబించిన రుణగ్రస్త ద్రవ్య విధానంవలన, బ్యాంకు రుణాలవలనే హెచ్చింది.

వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తుల్లో కనుపిస్తున్న పెరుగుదల లక్షణాలను, ఆర్థిక నిపుణులు సాధారణ స్థాయిని, ద్రవ్య ఆర్థిక విధానంలో వచ్చిన విస్తరణను దృష్టిలో పెట్టుకుని ఈనాడున్న డబ్బు చెలామణీని పరిశీలించాలి. అయితే ఉత్పత్తుల పెరుగుదల, ఆర్థికాభివృద్ధులకంటే నోట్ల ముమ్మరం ఇటీవల ఎక్కువగా పెరిగినట్లు కనుపిస్తున్నది.

బ్యాంకు బుకాయింపులు

బ్యాంకులిచ్చే బుకాయింపులు ఈ సంవత్సరం ఎక్కువైనాయి. ద్రవ్య చెలామణీ అధికం కావడానికి ఇది ఎక్కువగా తోడ్పడింది.

షెడ్యూల్డు బ్యాంకులు జారీచేసిన బుకాయింపులు 1954-55 లో రు. 60 కోట్లు హెచ్చితే ఈసంవత్సరం రు. 149 కోట్లు హెచ్చింది. అదే సమయంలో బ్యాంకుల్లో వేసిన డిపాజిట్లు యిచ్చిన బుకాయింపుకంటె 48 కోట్లు తగ్గాయి. బుకాయింపులు యివ్వవలసిన తరుణంలో 1955-65 లో షెడ్యూల్డు బ్యాంకులకు 180 కోట్లు కావలసి వుండగా రు 88 కోట్లు మాత్రమే లభించాయి. ఈ మేరకు షెడ్యూల్డు బ్యాంకులు రిజర్వు బ్యాంకుమీద ఆధారపడవలసి వచ్చింది. రిజర్వుబ్యాంకునుండి ఈ సంవత్సరాంతానికి రు. 53 కోట్లు ఈ బ్యాంకులు తీసుకున్నాయి. గత సంవత్సరం 17 కోట్లు మాత్రమే తీసుకున్నాయి.

రుణ సౌకర్య విధానం యథాతథంగానే ఉన్నప్పటికీ చట్టా వ్యాపారాన్ని అరికట్టడంలోను, ధరలు పెరగకుండా చూడటంలోను తగు జాగ్రత్తలు వహించుతున్నారు. ఇందు కోసమే 1956 ఏప్రిల్ నాల్గవ తేదీన రిజర్వుబ్యాంకు, అన్ని షెడ్యూల్డు బ్యాంకులకు సర్క్యులరు పంపుతూ ప్రతిపక్షంలో యిచ్చిన రుణాల వివరాలను తెలియజేయాలనీ కోరింది నిలవేసికలను బట్టి బియ్యం, ధాన్యం పై షెడ్యూల్డు బ్యాంకులు విపరీతంగా అప్పులు యిస్తున్నట్లు తేలింది. అందుపై రిజర్వుబ్యాంకు మేనెలలో మరొక సర్క్యులరు పంపుతూ చట్టా వ్యాపారానికి తోడ్పడే విధంగా ఆహార ధాన్యాలపై రుణాలనుఎక్కువ యివ్వరాదని తెలిపింది.

ప్రభుత్వ బడ్జెట్‌లు

1951-56 సంవత్సరాల మధ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్లలో లోటు యించుమించుగా 400 కోట్లు ఉంటుంది. 1951-52 లో ప్రణాళిక వ్యయం 259 కోట్లు ఉంటే 1955-56 లో రు. 600 కోట్లకు పెరిగింది.

1950-55 లో పన్నుల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయం 635 కోట్లు. జాతీయ దాయంలో ఇది 6 5% మాత్రం. 1955-56 లో పన్నులద్వారా మొత్తం ఆదాయం రు 735 కోట్లు. ద్వితీయ ప్రణాళికకాలంలో ప్రభుత్వరంగంలో వ్యయం ఏడాదికి అందాజుగా రు. 960 కోట్లు ఉంటుంది. దీనికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అదనపు పన్నులు విధిస్తాయి. పాడుపు ఉద్యమాన్ని వివిధమార్గాలద్వారా ఎక్కువచేస్తారు.

ప్రథమ ప్రణాళిక కాలంలో మార్కెట్లో సేకరించవలసిన రుణం అనుకున్న రు 115 కోట్లుకంటె రు. 62 కోట్లు ఎక్కువ వచ్చింది.

రిజర్వు బ్యాంకు వాడకంద్వారా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా నిల్వపెట్టబడితాలద్వారా, సేవ్యింగ్ సర్టిఫికేట్ల అమ్మకంద్వారా ప్రభుత్వ సెక్యూరిటీలను ప్రథమ ప్రణాళిక కాలంలో రు. 250 కోట్లవరకు వాడారు.

పాడుపు ఉద్యమాలద్వారా రు 235 కోట్లు సేకరించారు

1956-61 మధ్య మార్కెట్ నుండి రు. 700 కోట్లు, చిన్న మొత్తాల పొదుపుద్వారా రు 500 కోట్లు, మొత్తం రు. 1200 కోట్లు ప్రజల నుండి రుణం సేకరించాలని అంచనా.

విదేశ మారకం

1955-56 మేనెలలో విదేశమారకం నిల్వనిబట్టి సుమారు రు. 20 కోట్లు లోటు ఏర్పడుతుంది. గత సంవత్సరం ఇదేకాలంలో 23 కోట్లు నిల్వ ఉన్నది.

ప్రథమ ప్రణాళిక కాలంలో విదేశ మారకం లోటు మొత్తం రు. 27 కోట్లు ఉంటుంది. ఈ కాలంలో స్టెర్లింగ్ నిల్వలనుండి రు. 290 కోట్లు తీసుకుందామని అనుకుంటే రు. 140 కోట్లు మాత్రమే తీసుకోవడం సాధ్యమైంది. ద్వితీయ ప్రణాళిక కాలంలో ఎక్కువగా యంత్రాలను యితర పరికరాలను దిగుమతి చేసుకోవలసి ఉంది. కనుక స్టెర్లింగ్ నిల్వల నుండి 200 కోట్లు తీసుకోవాలి. విదేశాల సహాయం 800 కోట్లు వరకు సంపాదించాలి. ఈ దృష్ట్యా ఎగుమతి వ్యాపారాన్ని హెచ్చించవలసిన అవసరాన్ని వేరే చెప్పనక్కరలేదు.

ప్రథమ ప్రణాళిక కాలంలో సంపాదించిన అనుభవంతో, సుస్థిరత్వంతో ద్వితీయ ప్రణాళిక ప్రారంభిమవుతోంది. ధరలనిలకడ స్థితికి భంగం కల్గకుండా పెట్టుబడిని, పొదుపును ఎక్కువచేయడం, ఉత్పత్తిని, ఉద్యోగావకాశాలను ఎక్కువచేయడం ప్రధాన సమస్య అవుతుంది.

ప్రథమ ప్రణాళిక కాలంలో ప్రభుత్వరంగం, ప్రైవేటు రంగాలకు ఇంచుమించు సమానంగా మొత్తం రు. 8100కోట్లు ఖర్చయింది. ద్వితీయ ప్రణాళికకాలంలో వ్యయం రు 6200 కోట్లు ఉండాలని అంచనా. ఇందులో నూటికి 60 వంతులు ప్రజా పెట్టుబడి ఉంటుంది. రు 1200 కోట్లు రుణగ్రస్త ద్రవ్య విధానంద్వారా లభ్యమయ్యే ద్రవ్య చెలామణీ రిజర్వు బ్యాంకు, యితర బ్యాంకులు యిచ్చేరుణాల పీట నిన్నటిద్వారా ఏర్పడే అధికచెలామణిని పాక్షికంగానైనా అరువులో పెట్టాలంటే స్టెర్లింగునిల్వ

ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం

డిసెంబరు 8 వ తేదీన

వాల్తేరు, సెప్టెంబరు 7

ఆంధ్ర విశ్వవిద్యాలయ పట్టభద్రుల స్నాతకోత్సవం ఈ ఏడాది డిసెంబరు 8 వ తేదీ శనివారం సాయంకాలం 5 గంటలకు జరుగుతుంది. ఛాన్సలరు అధ్యక్షత వహిస్తారు.

తిరుకొచ్చిలో రాష్ట్రపతిపాలన పొడగింపు

రాజ్యసభలో తీర్మానామోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7

లోక్‌సభ ఆమోదించిన విధంగా తిరుకొచ్చిలో రాష్ట్రపతి పరిపాలనను పొడిగించే ప్రభుత్వ తీర్మానాన్ని నేడు రాజ్యసభ ఆమోదించింది. తీర్మానంపై జరిగిన చర్చలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. నారాయణనాయర్ మాట్లాడుతూ కాంగ్రెసు చేసిన పాపాలకు తిరుకొచ్చి రాష్ట్ర ప్రజలను, ప్రజాస్వామ్య పరిపాలనలేకుండా దండించుతున్నారని, రాష్ట్రపతిపాలన రాజకీయ కారణాల వలనే ప్రవేశపెట్టారని అన్నారు. రాష్ట్రపతి పాలనలేకుండా మరో మార్గమేదైనా అవలంబించాలని అన్నారు.

శ్రీ ఎస్. సి. శేఖర్ (కమ్యూనిస్టు-కొచ్చి) యూనివర్సిటీ అధ్యాపకుల వేతనాలను హెచ్చించే విషయం ఆలోచించాలని అన్నారు.

శ్రీ మాధవమీనన్ (కాంగ్రెసు-మద్రాసు) మాట్లాడుతూ అధికారం కోసం చేసుకొనే అసంగతమైన ఒప్పందాల వలన అక్కడి వాతావరణం కలుషితంగాకుండా చేయడానికే రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టారన్నారు.

శ్రీ మహమద్ ఇస్మాయిల్ (ముస్లింలీగ్ - మద్రాసు) రాష్ట్రపతి పాలన సాగించడంద్వారా నూతన కేరళలోనే కొత్త ప్రాంతాల వారికిగూడా ప్రజాస్వామ్య పరిపాలనా వరాళం పోతోందన్నారు.

చర్చానంతరం తీర్మానాన్ని సభవారు ఆమోదించారు.

బజారు ధరలు

విజయవాడ, సెప్టెంబరు 10

(మధ్యాహ్నం గం. 1 వరకు)

బంగారం ధరలు

పేలిమి పాత	104	0	0
కొత్త	103	0	0
వజరము 68	8	0	జార్జి 67 8 0
వెండి 100 తులములకు	173	0	0
1 తులము	1	12	6

ధాన్యం ధరలు

24 సెంబరు	27	8	0
వరి సన్నాలు	26	4	0
12 సెంబరు	25	8	0
అక్కుబ్బు	25	8	0
కనుము	25	0	0
కొత్తాయిలి	25	0	0

బియ్యం ధరలు

24 సెంబరు	63	0	0
వరి సన్నాలు	60	0	0
12 సెంబరు	58	0	0
అక్కుబ్బు	58	0	0
కనుము	57	0	0
కొత్తాయిలి	57	0	0

అపరాల ధరలు

మినుములు 240 పౌ.	60	8	0
కందులు	38	8	0
నల్ల పెసలు (పూలాలు)	40	0	0
పచ్చ పెసలు 240	39	8	0
పచ్చ పెసలు (మట్టపి)	44	0	0
పెసరపప్పు (తేజవాళి)	41	0	0
పెసరలు (సంజాలు)	35	0	0
ధనియాలు 90 పౌనులు	31	8	0
ఉలవలు	30	0	0
ఆముదాలు	40	0	0
పంచదార (ఉయ్యూరు)	92	0	0
బెల్లం దుణగు 4-0-0,	5	4	0
మిర్చి ,, 16/-	22	0	0
నీరుల్లి ,,	1	12	0
వెల్లుల్లి ,,	8	8	0
చింతపండు (దుణగు) 4 × 0	6	8	0
నువ్వుల నూనె (దుణగు)	28	0	0
కొబ్బరినూనె డబ్బా	27	0	0
తేయపొగాకు పప్పు 177 పౌ. 58-8-0	59	12	0
,, నూనె దుణగు	16	4	0
,, కర 180 పౌ.	16	0	0
,, దుడ్డిపిండి 180 పౌ.	17	8	0
కొబ్బరి కాయలు 1000	138	0	0
పసుపు పుట్టి	145	0	0
సంచాలు 100	104	8	0
,, ఫ్యాక్టరీ	98	0	0

కార్మికుల పనిపట్టి బోనస్సు నిర్ణయం

అల్యూమినం కంపెనీ కార్మికులకూ, యజమానులకీ అయిదేండ్ల ఒప్పందం

కలకత్తా, సెప్టెంబరు 7

"కార్మికులకిచ్చేబోనసు కంపెనీకి వచ్చే లాభాల్ని పట్టి నిర్ణయించడం సరియైన పద్ధతి కాదనీ, కార్మికులు చేసేపనిని పట్టి బోనసివ్వడం సరియైనద"ని బేలూరులోని అల్యూమినం కంపెనీ బ్రిటిష్‌యజమానులూ, కార్మిక ప్రతినిధులూ చేసుకొన్న ఒక ఒడంబడికలో నే డుదహరించారు.

బేలూరు కలకత్తాకు సుమారు ఆరు మైళ్ళల్లోవుంది. ఇక్కడున్న అల్యూమినం ఫ్యాక్టరీ ఇండియా వారి యాజమాన్యం క్రింద వుంది. కొద్దిగోలలుగా కార్మిక ప్రతినిధులకూ, కంపెనీ యజమానులకూమధ్య రాయబారాలు జరుగుతూ వేర్వేరు పనులకు ఎంతెంత జీతం ఇవ్వాలి అనే సమస్యపై ఉభయపక్షాలూ ఒక ఒప్పందానికి వచ్చారు.

ఈ ఒప్పందం అయిదేళ్ళ అమలులో వుంటుంది. ఈ మధ్యకాలంలో కార్మికులు సమ్మెచేయరాదు. యజమానులు లాకౌట్ చేయరాదు. కార్మికుల ఉత్పత్తిని పట్టి నెలసరిబోనసూ, సాలుసరి బోనసూకూడ లభించేటందుకు ఒప్పందంలో ఏర్పాట్లున్నాయి. ఇది వెంటనే అమలులోకి వస్తుంది.

పరిశ్రమ అభివృద్ధికి ప్రధాన ఆటంకంగా వున్న కార్మికుల అసంతృప్తి దీనితో తొలగుతూంది గనుక ఈ ఒడంబడికకు చాల ప్రాముఖ్యమున్నది. కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు ఇ. ఎస్. గ్రీన్‌వుడ్ పత్రికా విలేఖరులతో అన్నారు.

కంపెనీ తరఫున కార్మిక ప్రతినిధులతో చర్చలు జరిపిన శ్రీ పి. ఎస్. కృష్ణమాచారి ప్రసంగిస్తూ సమ్మెకాలంలో పని మందంగా చేసేపద్ధతులకు పూనుకోబోమని కార్మికులు హామీ యిచ్చారన్నారు.

సత్యాగ్రహులపై పోలీసు దౌర్జన్యాలు

శ్రీ రామమనోహర లోహియా ఖండన

పాట్నా, సెప్టెంబరు 8

పాట్నా విశ్వవిద్యాలయం సోషలిస్టు క్లబ్ ఆధ్వర్యాన జరిగిన సభలో సోషలిస్టు నాయకుడు శ్రీ రామమనోహర లోహియా ప్రసంగిస్తూ పార్టీ 12 కోరికలకై సాగిస్తున్న సత్యాగ్రహంలో గతివారం రోజులలోనూ 950 మంది సోషలిస్టులు పాల్గొన్నారన్నారు.

సత్యాగ్రహులను పోలీసులు హింసించారని చెబుతూ, దేశంలో కొన్నిచోట్ల దౌర్జన్యాలు చేసినవారిని శిక్షగా పోనిచ్చి ప్రభుత్వం శాంతియుతంగా సత్యాగ్రహంచేసిన వారిని కొట్టి శిక్షిస్తూందన్నారు.

తుంటరి పద్ధతులూ, పోలీసు దౌర్జన్యాలూ ఆగకపోతే ప్రజాతంత్రం బ్రతికలేదనీ, అవి నియంతృత్వానికే దారితీస్తాయనీ అన్నారు.

విలేఖరులడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ సత్యాగ్రహులలో విద్యార్థులు పాల్గొనాలని తాము చెప్తామనీ, అవిషయాన్ని నిర్ణయించుకోవలసింది విద్యార్థులేననీ ఆయన అన్నారు.

రున్నేవానికే భూమి, నిరుద్యోగులకు ఉద్యోగమూ, జీవనభృతీ ఇవ్వాలి మొదలైన 12 కోరికలతో బీహారులో సోషలిస్టుపార్టీ వారం రోజులుగా సత్యాగ్రహం చేస్తుంది.

పోడాబుడ్ల యుద్ధం

మహాపంజాబు వాదులకు కాంగ్రెసు వాదులకు మధ్య

అమృతసర్, సెప్టెంబరు 8

కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శ్రీమన్నారాయణకు స్వాగతం ఇవ్వడానికి వచ్చిన కాంగ్రెసు వాదులూ, వచ్చిన డెండాలు చూపవచ్చిన మహాపంజాబీ వాదులూ అమృతసర్ స్టేషన్‌లో సోడా సీసాలతోనూ, రాళ్ళతోనూ కొట్టుకొన్నారు. పోలీసులతో సహా ఉభయ పక్షాలలోనూ చాలమంది గాయపడ్డారు. మహాపంజాబీ వాదుల్ని తరిమివేయడానికై పోలీసులు బాష్పవాయువు నుపయోగించారు.

స్టేషన్‌నుంచి తరిమివేస్తే మహాపంజాబీ వాదులు ఇటుకట్టె భాగులు నూనల్లతెండాలతో నిలబడి, ఇటులో వస్తున్న శ్రీమన్నారాయణను వ్యతిరేకిస్తూ నినాదాలు నిచ్చారు. రాళ్ళతో కొట్టి ఆయన కూర్చున్న పెట్రోలులుపులు పగలకొట్టారు.

పంజాబులో ప్రాంతీయ సంఘాల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూనూ, హోషియార్పూర్ ఘటనలను విచారించి శ్రీమన్నారాయణ ఇచ్చిన నివేదికను అమలు జరపనందుకూ నిరసిస్తూ మహాపంజాబ్ వాదులు యీ ప్రదర్శనలు చేశారు.

నేటి సాయంకాలం కాంగ్రెసువారూ, మహాపంజాబు వాదులూ కూడా నగరంలో బహిరంగ సభలు జరిపారు.

కాంగ్రెసు సభలో శ్రీమన్నారాయణ ప్రసంగిస్తూ హోషియార్పూరులో దౌర్జన్యాలు చేసిన అధికారులపై ప్రభుత్వం తీసుకొన్న చర్యలు వివరించారు.

"ఇద్దరు మేజస్ట్రేట్లనూ, ఇద్దరు సబినస్పెక్టర్లనూ బదిలీ చేశారు. అడవాళ్ళపై లాఠీచార్జి చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుతాపం ప్రకటించారు. కేసులెత్తి వేసుకున్నారు. వై దీల్ని విడిచిపెట్టారు. మరో ప్రభుత్వం మాత్రం ఏంచేయగలదు?"

మహాపంజాబు రాష్ట్రంకోసం నారాలపై హోషియార్పూరులో పోలీసులు దారుణ హింసాకాండ సాగించారు. స్త్రీలపై దౌర్జన్యాలు కూడా జరిగాయి. కాంగ్రెసుసంస్థ, అధికారులూకూడ అదంతా అబద్ధమని అని అన్నా చివరకు ప్రజాందోళనకు తలవొగ్గి ఆ దుర్నయాలు జరిగినట్లు అంగీకరించవలసి వచ్చింది.

ఒలింపిక్ పోటీలకు శ్రీ ఈశ్వరరావు ఎన్నిక

బొంబాయి, సెప్టెంబరు 7

బరువుఎత్తు పోటీలలో భారతదేశంలో మిడిల్ హెవీ వెయిట్ ఛాంపియన్‌గా పరిగణించబడిన కామినేని ఈశ్వరరావుగారిని మెల్బోర్న్‌లో జరిగే ఒలింపిక్ పోటీలకు పంపడానికి ఇండియన్ ఒలింపిక్ ఎసోసియేషన్ నిశ్చయించింది. ఒలింపిక్ పోటీకి పంపబడుతున్న ఇద్దరు భారతీయులలో ఒకరు ఈశ్వరరావుగారు. వీరిని జేమరతుగా ఎన్నుకొన్నారు. రెండవవారిని ఆర్. ఎస్. కేశాయి, ఆర్. కె. కర్వార్కర్ (బొంబాయి) వి. మూకన్ (మద్రాస్) ఎ. కె. దాస్ (బెంగాల్) లలో ఒకరిని కలకత్తాలలో జరిగే పోటీలలో ఎన్నుకొని పంపుతారు.

చెల్లంపల్లి గనిలో ప్రమాదం

చెల్లంపల్లి, సెప్టెంబరు 5

చెల్లంపల్లి బొగ్గుగనులలోని మాగ్నెట్ పిట్‌లో గతనెల 29 వ తేదీన కప్పుకూలి నల్లెంపల్లి బోయం అను లాడీసు కార్మికుడు తలపగిలి చనిపోయాడు.

(వి. వి)

సోవియట్‌లో జీతాల పెంపుదల

మాస్కో, సెప్టెంబరు 8

సోవియటులో అతి తక్కువ జీతాలను తీసుకుంటున్నవారి వేతనాలను పెంచడానికి 1957 బడ్జెటులో ఎనిమిది బిలియన్ రూబుల్లు కేటాయించారు. జనవరి నుండి జీతాలను పెంచుతారు.

ఈమధ్యల ప్రకారం పనివారిలో అత్యధిక సంఖ్యాకుల జీతం 300-350 రూబుల్లకన్నా తక్కువ ఉండదు. గ్రామసీమలో పనిచేసేవారికి 270 రూబుల్లుంటుంది. 370 రూబుల్లకన్నా తక్కువ నెల జీతంవారికి రాబడి సున్నాలు ఉండవు.

హరిజనులకు ఇళ్ల స్థలాలు

వెంటనే విడగొట్టాలని

ఒంగోలు తాలూకా వ్యవసాయ కూలీసంఘం విజ్ఞప్తి

ఒంగోలు, సెప్టెంబరు 7

గుంటూరు జిల్లా ఒంగోలు తాలూకా వ్యవసాయ కూలీసంఘ కార్యవర్గ సమావేశం ఈ నెల 2 వ తేదీన జరిగింది. క్రింది తీర్మానాలు ఆమోదించారు.

జి. వాలరాపూరు మొదలైన గ్రామాల హరిజనుల యిండ్ల స్థలాలు కుంజారు అయి ఎన్నో సంవత్సరాలైనా యింతవరకు స్థిరపట్టాలు వేసి వాళ్ళకు యివ్వలేదు. వెంటనే ప్రభుత్వం ఆ యిండ్ల స్థలాల విషయంలో చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతము తాలూకాలో పేద ప్రజలయొక్క ఆహారపరిస్థితి చాల క్లిష్టంగా వున్నది. కొంచెంకొంచెం ధరలు విపరీతంగా పెరిగిపోతున్న వి. వ్యవసాయ కూలీలకు పనులు దొరుకుటలేదు. భూస్వాములు గింజలు దైటు పెట్టడం లేదు. కాన ప్రభుత్వం ధరల పెరుగుదలను అరికట్టుటకు చర్యలు తీసికోవలయునని, యీలోగా సాధ్యమైనన్ని చౌకడిపోలను తెరవవలయునని కోరారు.

టంగుటూరు ఐ. యల్. టి. డి. కంపెనీ మేనేజిమెంటువారు 9 మంది కార్మికుల మీద అన్యాయంగా కేసు బనాయించి కార్మికులను పనినుండి తొలగించినందుకు అసమ్మతిని తెలియజేశారు. వెంటనే వారి కార్మికులను తిరిగి పనిలో పెట్టుకోవలెనని కోరారు.

కవికి ప్రజల ఆదరాలతో సాన్నిహిత్యం అవసరం

కడప సన్మాన సభలో

శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులుగారి ప్రసంగం

కడప, సెప్టెంబరు 7

"ఈనాటి కవిని ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాయి. దేశం నలుమూలలా భావవిప్లవం సాగుతోంది. నీతిసూత్రాలు మారడమూ, నీతిశాస్త్ర పునాదులనే శంకించడమూ జరుగుతోంది. జనజీవితంలో కలిగే మార్పులను గుర్తించకుండా, వారిలో కలుగుతున్న ఆదేశాలతో సంబంధంలేకుండా నేను వుండగలనా? సమకాలిక చరిత్రలతో సంబంధం లేకుండా ఏదో ఒక కావ్యం వ్రాయగలనా? ఈ భావవిప్లవాన్ని కొంతైనా ఆకళింపుకోకుండా నేను కవి కాగలనా? ఈ సమస్యలు నన్ను బాధిస్తున్నాయి. వ్రాయవలసిన కావ్యాన్ని గురించి నామనస్సులో ఒక అంతర్యుద్ధం జరుగుతోంది. చిత్తశాంతికోసమే మీ ఆశీర్వాద బలంతో ఒక గొప్ప కావ్యాన్ని వ్రాయగలనని ఆశిస్తున్నాను." అని శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులగారు 2 వ తేదీ కడప రామకృష్ణ మిషన్ హైస్కూలు ఆవరణలో తనకు జరిగిన సన్మానానికి సమాధానంగా చెప్పారు.

సుమారు రెండువేల మంది సాహిత్యాభిమానులు ఈసభకు వచ్చారు. సన్మానసభాధ్యక్షులు శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులగారికి 1325 రూపాయలు సమర్పించి ఆశీర్వదించారు.

ఆహ్వానసంఘాధ్యక్షుడు, స్థానిక ప్రముఖ న్యాయవాది శ్రీ ఆర్. రంగనాథంగారు ఈ సేకరించిన ధనం ఏ ఒక్కరిమంది ధనికుల దానమోగాదని, కడపజిల్లాలో అనేకమంది సామాన్యుల విరాళాల సముదాయమని చెప్పారు. మొత్తము స్వల్పంగా సేకరించడానికి కారణం కడపజిల్లా పౌరుల ఉపేక్ష కాదని, ఆహ్వానసంఘంవారి పరిమిత కృషియే అందుకు కారణమనిఅన్నారు.

ప్రముఖుల సందేశాలు

తరువాత డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్, మల్లంపల్లి సోమశేఖరశర్మ, కృపలాని (సాహిత్య అకాడమీ, న్యూఢిల్లీ), కె. ఎం. జార్జి (సాహిత్య అకాడమీ, న్యూఢిల్లీ) వారణాసి రామమూర్తి (ఆకాశవాణి, హైద్రాబాద్) సురనాథ్ కుంజన్‌పిళ్ళ (తిరువాన్కూరు విశ్వవిద్యాలయం) మొదలగు అనేక కవిపండితుల నుండి వచ్చిన సందేశాలు చదువబడ్డాయి.

కడపజిల్లా ఉపాధ్యాయ సంఘం వారు సమర్పించిన విజ్ఞప్తిలో కవిగారిని ప్రజాసామాన్యంతో మరింత సన్నిహిత సంబంధం కల్గించుకొనవలసినదిగా కోరారు.

శ్రీ గడియారం శేషశాస్త్రిగారి ప్రసంగం

పిమ్మట 'శివభారత' మహాకావ్యకర్త శ్రీ గడియారం వేంకటశేషశాస్త్రిగారు సభను ప్రారంభించారు. ఆయన తన ఉపన్యాసంలో ఇలా చెప్పారు.

"ఒక్కొక్క యుగానికి ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క సారస్వత జ్యోతి వెల్గుతుంది. ఒక యుగంలో అనేక కవులున్నా, ఆయుగం ఒకేదిగ మహాకవుల యుగంగానే గుర్తింపబడుతుంది. నన్నయ నాటినుండి ఈ విధంగా జరుగుతూవుంది. ఈనాటి కవులనీయు పాశ్చాత్యానికి ప్రతినిధులు ముప్పయిలలో పుట్టినవారు. వారు కవులు గా కొనియాడబడుతున్నారు.

నేను పిల్లలమర్రిండ లక్ష్మి అన్న పద్యపీఠికలు ఈ జీవిత భవిష్యత్తును గుర్తించాను. భావ, పాండిత్యం, మానవికి సంస్కారం వల్ల ప్రజాప్రేమాన్ని, ప్రజాజీవితాన్ని ప్రతిబింబించే పద్యంగా లేకపోయినంగా చదువబడితే అది సార్థకమైనది.

వీరి రచనలలో సంస్కారం, మాధుర్యం, ఔచిత్యం అపారం.

అనేక మహాకవులకు జన్మభూమి అయిన ఆంధ్రదేశం కవులను ఆదరించడం సహజం. పుట్టినవారు కేవలం మనవాడని సత్కరించడంలేదు. మహాకవి అని సత్కరిస్తున్నాం. ఏ జాతి అయినా తాను నిర్మించిన సాహిత్యంతోనే చిరస్థాయి అవుతుంది.

మీరిచ్చే ధనంతో వీరిదారిద్ర్యం శాశ్వతంగా తీరదు. ధనంకంటె ముఖ్యమైనది ప్రజాబాహుళ్యంలో కవులకు ప్రముఖస్థానం ఉండటం. విద్యుద్దీపాలు వెలిగితే చాలదు, ప్రతిపట్టణంలోనూ సారస్వత జ్యోతులు వెలగాలి. అని శ్రీ వేంకట శేషశాస్త్రిగారు ఉపన్యసించారు.

తరువాత అధ్యక్షులు శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు తమప్రసంగంలో ఇలా అన్నారు.

నారాయణాచార్యుల పట్టుదలతో వీరి కావ్యధిగమించి ముందుకు సాగారు. ఎవరు ఏమన్నా లెక్కచేయక కావ్యాలు వ్రాసారు.

నారాయణాచార్యుల కావ్యాల గురించి ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. వారి పెనుగొండ లక్ష్మి యెప్పుడో చదివినదైనా అందులో ఒక చరణము వాకింకా జ్ఞాపకముంది. "ఉలితో రాలకు చక్కిలింత లిడి" అన్నది. ఈఅపూర్వభావం మొదటిసారి విన్నప్పుడే ఈతడింతో పైకి రాగలడని అన్నాను. వారి 'శివతాండవం' చదువగా విన్నప్పుడు తుంగభద్రా ప్రవాహంలో కొట్టుకపోతున్నట్లు తోచింది. తరువాత 'మేఘదూతం' చదివాను. నాదృష్టిలో 'శివతాండవం' కంటె ఇది గొప్పదనవ. అన్నారు.

తరువాత అధ్యక్షులు శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులగారికి ఫల పుష్పాదిక తాంబూలాదులతో సహా రు. 1325 లు సమర్పించి ఆశీర్వదించారు.

తరువాత శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులగారు కృతజ్ఞత ఇలా అన్నారు.

ఈనాటి కవిని ఎన్నో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ముప్పయి సంవత్సరాలక్రితమే, ఈనాటికీ ఎంతో తేడావుంది. ప్రజల అభిరుచులు మారినవి. రాజుల చరిత్రలు ప్రజలకు రుచించవు. దేశం నలుమూలలా పెద్ద భావవిప్లవం సాగుతోంది. నీతిసూత్రాలు మారటమూ, నీతిశాస్త్ర పునాదులనే శంకించడం జరుగుతూవుంది. జనజీవితంలో కలిగే మార్పులను గుర్తించకుండా వారిలో కలుగుతున్న ఆదేశాలతో సంబంధం లేకుండా నేను వుండగలనా? సమకాలిక చరిత్రలతో సంబంధం లేకుండా ఏదో ఒక కావ్యం వ్రాయగలనా? ఈ భావవిప్లవాన్ని కొంతైనా ఆకళింపుకోకుండా, నేను కవినికాగలనా? ఈ సమస్యలు నా మనస్సును బాధిస్తున్నాయి.

"పెనుగొండ లక్ష్మి వ్రాసిన నాటి భావాలు ఈనాడు నాకు లేవు, ఆనాడు నాకు విజయనగర రాజులపైన మహాభిమానం. ఈనాడు నాలో చాల మార్పువచ్చింది. విజయనగర రాజుల చరిత్రను మహాకావ్యంగా వ్రాయాలనే ఆదేశం ఈనాడు నాకులేదు. వ్రాయవలసిన కావ్యాన్ని గురించి నామనస్సులో ఒక అంతర్యుద్ధం జరుగుతోంది. ఒకప్పుడు కొన్ని వ్యాసాలను 'వ్యాససంపుటి' అను పుస్తకరూపంలో ప్రకటించివున్నాను. పునర్ముద్రణకై ఈమధ్య దానిని చూచినప్పుడు నాకే రుచించలేదు. దానిని తిరిగి ముద్రించే ప్రయత్నం విరమించుకున్నాను. ఈ విధంగానాలో మార్పులవస్తున్నాయి. ఒక ఆవేదన, ఒక క్షోభ, నా జీవన్నును కలచుతూ వున్నాయి. నా జాతికి ఎట్టి కావ్యం వ్రాయాలి? ఎట్టి సాహిత్యం ఈనాటి ప్రజలకు మార్గదర్శకం? అనే తపనతో మహాకావ్య ప్రయత్నం చేయలేకపోతున్నాను. త్వరలో చిత్తశాంతికొరకే మీ ఆశీర్వాదబలంతో ఒక గొప్ప కావ్యాన్ని వ్రాయగలనని ఆశిస్తున్నాను." అని శ్రీ పుట్టపర్తి తమకు జరిగిన సన్మానానికి ఉచితరీతిని జవాబిచ్చారు.

ఉపాధ్యాయులకు కేంద్రం సూచించిన జీతాల స్కేళ్లు

అమలు పర్చాలని నెల్లూరు పట్టణ మేధావుల విజ్ఞప్తి

నెల్లూరు, సెప్టెంబరు 8

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన స్కేళ్ళను ఉపాధ్యాయులకు ఇవ్వాలని నెల్లూరు పట్టణ ప్రముఖులు 95 మంది విద్యామంత్రికి మహజరు నందజేశారు.

విజ్ఞప్తిపై సంతకాలు చేసినవారిలో 46 మంది అడ్వకేట్లు, లాయర్లు 10 మంది డాక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లూ, కాలేజి లెక్చరర్లూ, పత్రికావిలేఖరులూ ఉన్నారు. వీరుగాక కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపార్టీలకు చెందిన ముఖ్యులూ, సివిల్ లిబర్టీస్ యూనియన్, భారతసేవక సమాజ్, రైతు సంఘం, ఇన్సూరెన్సుసంఘం మున్నగు సంస్థలకు చెందిన ప్రముఖులూ ఉన్నారు.

తిరువూరు తాలూకా ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా ఉపాధ్యాయ సంఘం కార్యనిర్వాహకవర్గం సమావేశమై హయ్యర్, సెకండరీ గ్రేడుల ఉపాధ్యాయులకు కేంద్రం సూచించిన జీతాల స్కేళ్లను అమలుజరపాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

గన్నవరం రేంజి సీనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు చర్యలను ఖండిస్తూ ఈయనపై వెంటనే చర్య తీసుకోవాలని, విద్యార్థుల సరాసరి హాజరు 25 నుండి 20 వరకు తగ్గించాలని, బియ్యపు చౌకడిపోలు తెరవాలని కోరుతూ మరికొందు తీర్మానాలు చేయబడ్డవి.

డిప్యూటీ ముఖ్యమంత్రికి కృష్ణాజిల్లా ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి

ఆంధ్ర డిప్యూటీ ముఖ్యమంత్రి వుయ్యూరు వచ్చిన సందర్భంలో కృష్ణాజిల్లా ఉపాధ్యాయ సంఘం తరపున అధ్యక్షులు శ్రీ దేవరం వెంకట్రాయుడుగారు మెమొరాండాన్ని సమర్పిస్తూ 6000 మంది ఉపాధ్యాయులను నిరుద్యోగానికి బలిచేసే సరాసరి హాజరు నిర్ణయాన్ని అమలు జరపరాదని, జీవించటమే దుర్లభంగానున్న ఈ రోజుల్లో కేంద్ర ప్రభుత్వం సూచించిన జీతాల స్కేళ్ళను అమలు జరపాలని విజ్ఞప్తి చేశారు.

డోన్ తాలూకా ఉపాధ్యాయ సంఘం

డోన్ తాలూకా ఉపాధ్యాయ సంఘం శ్రీ కె. వెంకటరంగయ్యగారి అధ్యక్షతన సమావేశమై అన్ని మేనేజిమెంట్ల పాఠశాలలకు ప్రతి నెలా సక్రమంగా జీతాలు అందేలాగున చూడాలని, కేంద్రం సూచించిన స్కేళ్లను అమలు పర్చాలని, విద్యార్థుల సరాసరి హాజరు 20 ను మించి ఉంచకూడదని 1955-56 సంవత్సరపు ఇంక్రిమెంట్లు వెంటనే శాంక్షన్ చేయాలని తీర్మానించింది.

పేరూరు సెంటర్ ఉపాధ్యాయుల తీర్మానం

విద్యాభివృద్ధికి గొడ్డలిపెట్టుగా పరిణమించే హాజరు సమస్యను విరమించాలని, ఆంధ్రప్రదేశ్ అవతరణకు పూర్వమే కేంద్రం సూచించిన జీతాలస్కేళ్ళను అమలు జరపాలని విద్యాశాఖా మంత్రిని కోరుతూ అనంతపురంజిల్లా ధర్మవరం తాలూకా పేరూరు సెంటరు ఉపాధ్యాయుల సమావేశంలో తీర్మానించబడింది. సభకు శ్రీ బి. వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు.

హిందీ షార్టుహేండ్ టైపురైటింగు శిక్షణ

విజయవాడ, సెప్టెంబరు 8

ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సంఘ కార్యదర్శి ఇలా వ్రాస్తున్నారు:

విజయవాడలోని ప్రచారక విద్యాలయంలో రేపటినెల 17 వ తేదీనుంచి హిందీ (షార్టుహేండ్) టైపురైటింగు తరగతులు ప్రారంభించబడతాయి. వివరాలు కార్యదర్శి చిరునామాకు వ్రాసి తెలుసుకోవచ్చును.

దక్షిణ భారత హిందీ ప్రచారసభవారు, ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సంఘమువారు నిర్వహించు రాష్ట్రభాషా ప్రవీణ, రాష్ట్రభాషా విశారద, ప్రవేశిక, రాష్ట్రభాష, మధ్యమ, ప్రాథమిక పరీక్షలకు గాను విజయవాడలోని ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచార సంఘ కార్యాలయములో శిక్షణ యిస్తారు. పైతరగతులలో చేరగోరు విద్యార్థులు ఈ నెల 15 వ తేదీలోగా చేరవలయును.

1956 డిశంబరు నెలలో జరుగు సాహిత్యసమ్మేళన పరీక్షలకు, పరీక్షార్థులు తమ దరఖాస్తులను సెప్టెంబరు 20 వ తేదీ లోపుగా (విజయవాడ కేంద్రమునకు పంపగలవారు) ఆంధ్ర రాష్ట్ర హిందీప్రచారకసంఘం కార్యదర్శి, విజయవాడ - 2 కు పంపవలయును.



అతని భావి జీవితంతో జూదమాడకుడు!

ప్రాణాపాయంగా నున్నప్పుడు, ఎవరున్ను జూదపు ఎత్తును చేయజాలరు. ఐనను చాలమంది అజ్ఞానం వల్లను, దురభిమానం లేక న్యూనతమ పాదుపు మరియు స్వంత వైద్యములవల్లను వ్యాధి నాటుకుపోయి నలు విధాలా వ్యాపించునట్లు చేయుదురు. వారు అజ్ఞానపు మిత్రుల "సలహా" ననుసరించి, అశాస్త్రీయ "చికిత్స"లను జరిపి, "మురికియైన చౌక" ఔషధములతో పరీక్షించి చూచుటవలన రోగిశక్తి క్రమేపి హరించిపోవును. అదృష్టవశాత్తూ రోగి వ్యాధిరహితుడైనను ఆ వ్యాధి తీవ్రత శాశ్వతమైన అశక్తతా గుణమును గలిగించునట్టిది గనుక అతని భావి జీవితమునంతయు పాడుచేయును.

వ్యాధియొక్క ప్రథమ చిహ్నం కనిపించగానే, యోగ్యతగల వైద్యుని పిలిపించుడు. అయన తన విద్యాజ్ఞానము, శికణ మరియు అనుభవమునుబట్టి సరిగ్గా వ్యాధిని గుర్తించి మీ వ్యాధికి తగిన చికిత్స చేయగలడు.

అయన ఆజ్ఞల ననుసరింపుడు.

మీ వైద్యునితో సంప్రదింపుడు

ఆలెంబిక్ కెమికల్ వర్క్స్ కో., లిమిటెడ్, బరోడా-3, వారిచే ప్రచురించబడినది.

ACW PR.36.5 TL

ఆంధ్రలో భూసంస్కరణలపై కాంగ్రెసువారి వాగ్దాన భంగం

ప్రణాళికపై లోక్‌సభలో మాట్లాడుతూ డాక్టర్ చెలికాని రామారావుగారి విమర్శ

(విశాలాంధ్ర విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

ఆంధ్రలో కాంగ్రెసు ప్రభుత్వం ప్రణాళికా సంఘం వారి భూసంస్కరణల ఉపసంఘం చేసిన సిఫార్సులను త్రోసి పుచ్చడమేగాక గత ఎన్నికల్లో తాముచేసిన వాగ్దానాలను సహితం నెరవేర్చనందుకు కమ్యూనిస్టు సభ్యుడు డాక్టరు చెలికాని రామారావుగారు నిన్న లోక్‌సభలో తీవ్రంగా విమర్శించారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికపై లోక్‌సభలో చర్చ జరుగుతున్న సందర్భంలో డాక్టర్ రామారావుగారు ప్రసంగిస్తూ యిలా అన్నారు:

గత ఎన్నికల సమయంలో ఆంధ్రలో కమ్యూనిస్టుపార్టీ తాను అధికారంలోకి వస్తే మాగాణికి పాతిక యకరాలు చొప్పున, సెట్టిభూమికి 60 యకరాల చొప్పున భూకమతాలకు పరిమితినిస్తామని చెప్పింది. కాలువ దొర్లకుపూర్తిగారక్షణనుకల్పిస్తానన్నది. పాగుకు అనుకూలంగావున్న బంజరు భూములను వ్యవసాయ కూలీలకూ, నిరుపేద రైతులకూ ఉచితంగా పంచి పెడతానన్నది. కాంగ్రెసు పార్టీ కూడా ఇదే వాగ్దానాలను చేసింది. అయితే భూకమతాల పరిమితిని నిర్ణయించలేదు. భూ సంస్కరణలకు సంబంధించి సంతృప్తికరమైన తీర్మానాన్ని విమర్శల్లో కమ్యూనిస్టు పార్టీ మాదిరే కాంగ్రెసుపార్టీకూడా ఎన్నికల్లో ప్రజలకు వాగ్దానాలు చేసింది. ఇలాంటి కాంగ్రెసే అధికారానికి వచ్చిన తరువాత తన వాగ్దానాలనుభంగపరచడానికి సిద్ధపడింది. భూ కమతాలకు పరిమితిని నిర్ణయించడం సాధ్యం కాదని, సాధ్యమైనా వాంఛనీయం కాదని ప్రస్తుత ఆంధ్రప్రభుత్వం అంటున్నది. కాంగ్రెసు శాసనసభ్యులలో కొంతమంది భూ సంస్కరణలు కోరుతున్నారన్న విషయాన్ని నేను చెప్పుకొంటాను. కాని కొత్తగా కాంగ్రెసు మతం స్వీకరించిన కొందరు భూస్వాములు కాంగ్రెసులో చేరారు. వారికి నాయకత్వంమీద విపరీతమైన పలుకుబడివుంది.

కాంగ్రెసులో భూస్వాముల పలుకుబడి

కొత్తగా కాంగ్రెసులో చేరినవారెవరని ఒక కాంగ్రెసు సభ్యుడు ప్రశ్నించగా డాక్టర్ రామారావు తమ జిల్లాఅయిన తూర్పుగోదావరిలో ఎన్నికైన కాంగ్రెసు సభ్యుని పేరు చెప్పి ఆయన కొద్ది సంవత్సరాల క్రిందటనే కాంగ్రెసు వలంటీర్లను కొట్టించిన "పెద్దమనిషి" తెలిపారు.

ఆయనకు ఏడువందలఎకరాలువున్నదని, ఆయనకు కాంగ్రెసు టిక్కెట్టు యిచ్చారని వివరించారు. 1200 యకరాలుగల మరొక మాజీ జమీందారుకు కూడా కాంగ్రెసుటిక్కెట్టు ఇచ్చిన విషయాన్ని ఆయన తెలిపారు. కాసనసభ్యులుగా ఎన్నికైన తరువాత, తమను మంత్రిగా తీసుకొంటారనే కబురు తెలియగా తన జీవితంలో మొట్టమొదటిసారిగా విపరీతంగా ఖద్దరు కొన్నారన్నారు. "కొత్తవైష్ణవుడికి నామాలు ఎక్కువ" అన్న తెలుగు సామెతను ఆయన ఈ సందర్భంలో ఉదహరించారు. అలాగే వారు తెల్లటోపీలను ధరించి జాతీయభక్తులుగా చెలామణీ అవుతున్నారన్నారు.

భూదానాన్ని రాష్ట్రాల్లో కల్లి ప్రచారం చేసే పరుగుల ప్రణాళికా సంఘం చేసిన సిఫార్సులను రాష్ట్ర కాంగ్రెసు ప్రభుత్వాలు అమలుజరపనట్లు చూడటం మంచిదని కేంద్ర మంత్రులకు డాక్టర్ రామారావుగారు విజ్ఞప్తి చేశారు.

ఆ తరువాత డాక్టర్ రామారావుగారు మద్రాసు ట్రాన్సుపోర్టు కంపెనీ విషయాలలోనూ, కోలారు బంగారు గనుల విషయంలోనూ ప్రభుత్వం వహించి పెట్టబడిదారులకు లొంగిపోవడాన్ని ఖండించారు.

కృపలానీ ప్రసంగం

ప్రజాసోషలిస్టు నాయకుడు ఆచార్య కృపాలానీ మాట్లాడుతూ ద్వితీయ ప్రణాళికలో భారీపరిశ్రమలకూ, కీలక పరిశ్రమలకూ ప్రాధాన్యత యివ్వడాన్ని విమర్శించారు. భారీ పరిశ్రమల నిర్మాణం వలన నిరుద్యోగసమస్య పరిష్కారం కాదన్నారు. పరిశ్రమలను వికేంద్రీకరణ చేయాలన్నారు. ప్రతియిల్లూ, ప్రతిగ్రామమూ ఒకఫ్యాక్టరీగా తీయారవ్వాలన్నారు. కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహమివ్వాలన్నారు.

సేఠ్ గోవిందదాస్ (కాంగ్రెసు-మధ్యప్రదేశ్) ఇండస్ట్రీస్‌ను సెకండరీ స్కూళ్ళలోనూ, కాలేజీలలోనూ నిర్బంధం చేయాలనే రాష్ట్ర విద్యామంత్రుల సమావేశ సిఫార్సులను తీవ్రంగా ఖండించారు.

కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ మాట్లాడుతూ, ద్వితీయ ప్రణాళికాకాలంలో భూ సంస్కరణలను ప్రవేశపెట్టేందుకు శక్తివంతమైన చర్యలను తీసుకోవాలని కోరారు. వైనాలో బలవంతపు వ్యవసాయదారుల సహకారసంఘాల స్థాపనను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న మద్యపాన నిషేధ విధానాన్ని ఆయన విమర్శించారు. ప్రజలకు అత్యవసరమైన విద్య ఆరోగ్యాలను మద్యపాన నిషేధం కోసం అవతలకు నెట్టడంలో అర్థం లేదన్నారు

చర్చ సందర్భంలో ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా మాట్లాడుతూ, ద్వితీయ, తృతీయ పంచవర్ష ప్రణాళికల అమలుకు సాంకేతిక నిపుణులకొరత లేకుండా జాగ్రత్త తీసుకొంటామన్నారు.

ప్రణాళిక జయప్రదం కావాలంటే సాంకేతిక నిపుణుల అవసరం, ప్రజల సహకారం అత్యంత ముఖ్యమన్నారు. ప్రజాసహకారమేవుంటే వైజాగ్, రష్యాలలోకంటె హెచ్చుఫలితాలను సాధించగలమనే ఆశ తనకు గలదన్నారు.

భీమా ఉద్యోగుల జీతాల స్కేళ్లు

నాగపూర్, సెప్టెంబరు 9

భీమా కార్పొరేషన్ ఉద్యోగులకు జీవన వేతనం ఇవ్వడానికై రిజర్వు బ్యాంకు జీతాల స్కేళ్ళను, సర్వీస్ పరిస్థితులను ప్రాతిపదికగా చేసుకోవాలని అఖిలభారత జీవిత భీమా ఉద్యోగుల సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

ప్రస్తుత జీతాల స్కేళ్ళను తగ్గించడం గతంలో జరిగిన అన్యాయాన్ని సుస్థిరం చేస్తుందని, అఖిలభారతీయ కార్పొరేషన్‌ను సమర్థంగా నిర్వహించడానికి తోడ్పడదని వారన్నారు.

వీరు మూడు రోజులుగా జరుపుతున్న సదస్సు నిన్నరాత్రి ముగిసింది. భీమా పరిశ్రమ నిర్వహణకు భీమా కార్పొరేషన్ అధికారులు, ఉద్యోగుల సంయుక్త సంఘాలను వెంటనే ఏర్పాటుచేయాలని కూడా కోరారు.

పండగలకు తిరుగు ప్రయాణం టిక్కెట్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

ఈ ఏడు దసరా, దీపావళి, క్రిస్మస్ పండుగలకు దేశమంతటా రైళ్ళలో ఒకటి, రెండు, మూడవ తరగతులకు 1-3/4 చార్జికి తిరుగు ప్రయాణపు టిక్కెట్లు యివ్వబడతాయని రైల్వే మంత్రిత్వశాఖ నేడు ప్రకటించింది.

ఈ టిక్కెట్లు తీసుకొన్న వారు 14 రోజులలోగా తిరుగుప్రయాణాన్ని పూర్తిచేయాలి. ప్రయాణంచేసే స్టేషన్ల మధ్య కనీసం 150 మైళ్ళ దూరం వుండాలి.

దసరా పండుగకు అక్టోబరు 1 నుంచి 14వరకు, దీపావళికి అక్టోబరు 30 నుంచి నవంబరు 4వరకూ, క్రిస్మస్‌కు డిసెంబరు 16 నుంచి జనవరి 6 వరకూ టిక్కెట్లు ఇస్తారు.

కలకత్తా రేవులో ప్రతిష్టంభన

అసిస్టెంట్ హార్బర్ మాస్టర్ల రాజీనామాలు

కలకత్తా, సెప్టెంబరు 8

రాజీనామాలనిచ్చిన కలకత్తా రేవు అసిస్టెంట్ హార్బరు మాస్టర్లు 24 మంది నేడు పనిలోకి రానందున కలకత్తారేవు పని చాలవరకు స్తంభించిపోయింది. వారు సెప్టెంబరు 7 నుంచి రాజీనామా లిస్తూ అధికారులకు తెలియపరచారు.

రాత్రి చేసేపనికి అదనపు రేటు ఇవ్వాలనీ, ఓడల రాకపోకలలో ప్రత్యేక సదుపాయాలివ్వాలనీ రాజీనామా పెట్టినవారు కోరుతున్నారు.

తమ పనిని అత్యవసరోద్యోగంగా పరిగణిస్తామని కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటనను నిరాకరించాలని రాజీనామాలు పెట్టిన ఉద్యోగులు శుక్రవారం రాత్రి సమావేశమయి తీర్మానించుకొన్నారు. ఆ మధ్యాహ్నమే ప్రభుత్వ ప్రకటన వెలువడింది.

"యజమాని ఇచ్చేడిసంతృప్తికరంగా లేకపోతే ఉద్యోగి పని మానుకు పోవడానికి హక్కువుంది. మాకు న్యాయం కలిగించడానికి పోర్టుకమిషనర్లు అశక్తత చూపారు. మేము ఉద్యోగాలు వదులుకొన్నాం. ఎప్పుడో యుద్ధకాలంలో చేసిన ఒక ఆర్డినెన్సును చూపించి మాచేత బలాత్కారంగా పని చేయించవూనుకోవడం ప్రభుత్వానికి తగదు. న్యాయంగా ప్రవర్తించే యజమానివద్ద పనిచేయడానికి మాత్రమే అంగీకరిస్తాం"-అని రాజీనామా లిచ్చిన ఉద్యోగులు సమావేశానంతరం ఒక ప్రకటనచేశారు.

అసిస్టెంట్ హార్బర్ మాస్టర్లు 32 మంది. వారిలో 23 మంది భారతీయులు. తొమ్మిదిమంది యూరపియనులు. రాజీనామా లిచ్చినవారిలో ఒక యూరపియన్ కూడా వున్నారు.

మిగిలిన అసిస్టెంట్ హార్బరుమాస్టర్లు పనిలోకి వచ్చారు. కాని, రోజూకు 25-30 ఓడల రాక-పోకలు జరిగే కలకత్తా రేవులో ఈనాడు ఆరు ఓడల పనిమాత్రం జరుగుతూంది.

మహమ్మదలీకి రిపబ్లికన్ పార్టీ సహకారం

ఖాన్‌సాహెబ్ ప్రకటన

కరాచీ, సెప్టెంబరు 9

పాకిస్తాన్ ప్రధానమంత్రి పదవికి రాజీనామా యిచ్చిన మహమ్మదలీని రిపబ్లికన్ పార్టీ ఇప్పటికీ పూర్తిగా బలపరుస్తున్నదని పశ్చిమ పాక్ ముఖ్యమంత్రి డాక్టర్ ఖాన్‌సాహెబ్ తెలియజేశారు. ఆగస్టు 27న సమావేశమైన కొయిలిషన్ పార్టీ మహమ్మదలీ పైవిశ్వాసం ప్రకటించిందన్నారు.

రిపబ్లికన్‌పార్టీలో చేరడానికి మహమ్మదలీ ఇచ్చగించలేదని కరాచీలో ఉన్నతవర్గాలవారు తెలిపారు. అయితే స్వతంత్రసభ్యుడుగా మహమ్మదలీ ప్రధాని పదవిని నిర్వహించే అవకాశం లేకపోతేదన్నారు.

రిపబ్లికన్‌పార్టీ వర్గాలవారు ముస్లిం లీగ్ నుంచి మహమ్మదాలీ రాజీనామాకు హస్తం వెలిబుచ్చారు. ఆయన్ని కొత్తి ప్రభుత్వం ఏర్పాటు జేయవలసిందిగా అధ్యక్షుడు ఇస్కందర్ మిర్జా కోరాలని సూచించారు.

హీరాకుడ్ ప్రాజెక్టు క్రింద నీటి పారుదల

బారాఘర్ కాలవ ప్రారంభం

హీరాకుడ్, సెప్టెంబరు 8

నిన్నటిరోజున హీరాకుడ్ ప్రాజెక్టు నీటిని బారాఘర్ కాలవకోడి వదలటంతో ప్రాజెక్టు క్రింద నీటి పారుదలకు ప్రారంభోత్సవం జరుపబడింది.

హీరాకుడ్ బహుళ ప్రయోజన సాధక ప్రాజెక్టు. దీనిక్రింద రెండు పంటలలో సుమారు అయిదులక్షల ఇరవయ్యయిదు వేల ఎకరాలు సాగవుతాయి. ఈ ఏడాది లక్ష ఎకరాలకు నీరిస్తారు.

"ఒరిస్సా ప్రజలకు చేయవచ్చిన వాగ్దానం నెరవేరింది" అని ఈ సందర్భంలో కేంద్ర నీటిపారుదల, విద్యుత్ ప్రణాళికామంత్రి శ్రీ కె. ఎల్. నందా తమ సందేశాన్ని పంపారు.

ఆంధ్రరాష్ట్ర అవతరణోత్సవం

మద్రాసు, మైసూరు, హైద్రాబాద్ ముఖ్యమంత్రులకు ఆహ్వానం

కర్నూలు, సెప్టెంబరు 9

అక్టోబరు ఒకటిన జరిగే ఆంధ్రరాష్ట్రావతరణ వార్షికోత్సవంలో పాల్గొనవలసిందిగా మద్రాసు, మైసూరు, హైద్రాబాద్ ముఖ్యమంత్రులకు ఆహ్వానాలు పంపబడ్డాయని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడిక్కడ చెప్పారు.

ఈ ఏడు అక్టోబరు 1 న సాంస్కృతిక కార్యక్రమాలుంటాయని, ఇది పరిధులలో పోలీస్ పెరేడ్ వుండదని ఆయన చెప్పారు.

హైద్రాబాద్ మంత్రివర్గంలోని తెలంగాణా ప్రతినిధులు కూడా ఈ ఉత్సవాలకు హాజరవుతారని శ్రీ సంజీవరెడ్డిగారు నిన్న చెప్పారు. ఆంధ్ర - హైద్రాబాద్ మంత్రుల సమావేశాన్ని కర్నూలులో సెప్టెంబరు 30 న ఏర్పాటుచేశామని, అందుకై వచ్చే తెలంగాణా మంత్రులు ఆంధ్రరాష్ట్రావతరణ ఉత్సవాలలో పాల్గొనవలసిన అవసరం అన్నారు.

తెలంగాణా ప్రజలలో, ముఖ్యంగా విద్యార్థులలో ఆంధ్రప్రాంత సోదరుల పట్ల వైఖరి మారిందని, ఇదివరలో విలీనాన్ని వ్యతిరేకించినవారు, ఇప్పుడు విలీనంకొరకు ఉత్సాహంతో ఎదురు చూస్తున్నారని అన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి శుభసూచకమన్నారు.

ఆంధ్ర శాసనసభ్యులు ఉత్సవాలలో పాల్గొనడానికి అనువుగా ఆంధ్ర శాసనసభ సెప్టెంబరు ఆఖరు వారంలో సమావేశమవుతుంది.

బ్రిటిష్, ఫ్రెంచి సేనల సమీకరణకు నాజర్ అసమ్మతి

— మెంజీస్ కమిటీకి వివరణ

కైరో, సెప్టెంబరు 9

సైప్రస్‌లో బ్రిటిష్, ఫ్రెంచి సేనలను దింపటం ఈజిప్టుకి ఆందోళన కలిగిస్తున్నదని, అట్టి చర్యలు సాధారణ పరిస్థితులు నెలకొనడానికి ఆటంకంగా తయారవుతాయని అధ్యక్షుడు నాజర్ మెంజీస్ కమిటీకి చెప్పినట్లు తెలుస్తున్నది.

మెంజీస్ కమిటీ ఏకో సంతోషం వచ్చిందన్న వాతావరణాన్ని కల్పించుతున్నప్పటికీ, ఈజిప్టు వారు కలం దృఢ సంకల్పంతో నిలబడడం గమనించదగిన విషయమని పి. టి. ఐ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

ఆరబ్బులు చూపుతున్న అచంచల దీక్ష ఈజిప్టు వైఖరికి మద్దతివ్వడమే గాక, మెంజీస్ కమిటీలో సంతోషాలు ఏర్పడడానికి దోహదమైంది. అంతర్జాతీయ పథకాన్ని పట్టుకుని వుండటమూ లేదా అనే సంధ్య స్థితిలో వారు పడ్డారు. కాలువను ఈజిప్టు నిర్వహిస్తుంటే విషయంలో రాజీ వుండదని నాజర్ వాళ్ళకి ఖచ్చితంగా చెప్పాడు.

బుధవారం రాత్రి జరిగిన సమావేశంలో నాజర్ సూయజ్ కాలువలో నౌకాయానం గురించి, వినియోగదారులకు గ్యారంటీ గురించి, కాలువ భద్రతను గురించి తన అభిప్రాయాలు వివరించినట్లు తెలుస్తున్నది. ఈ అభిప్రాయాలను చర్చించే సందర్భంలోనే మెంజీస్ కమిటీలో అభిప్రాయభేదాలు ఏర్పడ్డాయట.

చైనా ప్రధానితో సింహళ ప్రతినిధివర్గం భేటీ

హాంకాంగ్, సెప్టెంబరు 9

లండన్‌లోని సింహళ హైకమిషనర్ సర్ కొరియా నాయకత్వాన వచ్చిన సింహళ ప్రతినిధివర్గం నేడు చైనా ప్రధాని చౌ ఎన్ లైను కలుసుకొని మాట్లాడారు. ఈప్రతినిధివర్గంలో ముగ్గురు సభ్యులున్నారు.

బ్రిటన్, ఫ్రాన్సులకు డల్లెస్ హితవు

వాషింగ్టన్, సెప్టెంబరు 9

మెంజీస్ కమిటీ చర్చలు విఫలం అయితే సూయజ్ సమస్యను భద్రతా సమితి ముందుకు తేవలసిందిగా అమెరికా విదేశాంగమంత్రి బ్రిటన్, ఫ్రాన్సులకు సలహాయిచ్చారు. అయితే భద్రతా సమితిలో వచ్చే చర్చలలో నౌకాయాన స్వేచ్ఛకు హామీలు కోరవలసిందనీ, కాలువ కంపెనీని జాతీయం చేయడం గురించిన చర్చలు తీసుకురావద్దనీ బ్రిటన్ ఫ్రాన్సులను డల్లెసు సూచిస్తున్నట్లు చెప్పబడుతూంది.

చర్చలు విఫలం అయినా బ్రిటన్, ఫ్రెంచి పైలట్లను పిలిపించివేయవలదని డల్లెస్ పట్టుబడుతున్నట్లుచెప్తున్నారు. ఆ విధంగా పిలిపించివేస్తే కాలువ ప్రయాణాలు మొండిపడి ఘర్షణలు వస్తాయని ఆయన భావిస్తున్నారట.

బ్రిటిష్, ఫ్రెంచి మంత్రుల సభ

మెంజీస్ నివేదిక కొరకై నిరీక్షణ

లండన్, సెప్టెంబరు 9

మెంజీస్ కమిటీ తిరిగి రాగానే ఆయన ముఖతహా జరిగిన చర్చలను వివేచించడానికై బ్రిటిష్, ఫ్రెంచి ప్రధానులూ, విదేశాంగ మంత్రులూ రేపిక్కడ సమావేశం అవుతారు.

మెంజీస్ కమిటి ప్రయత్నాలు విఫలమైతే సూయెజ్ సమస్యను భద్రతాసమితిలో పెట్టడమూ, తీర్చాయనే విషయాన్ని ఆ సమావేశంలో నిర్ణయిస్తారు.

బాంక్మరల్ భవనంలోవున్న ఎలిజబెత్ రాణి కలుసుకొనడానికి నిన్న బ్రిటిష్ ప్రధాని ఈడన్ స్కాట్లండ్ వెళ్ళారు. ఆయన నేడిక్కడికి తిరిగి వస్తారు.

బ్రిటిష్ మంత్రివర్గం మంగళవారం నాడు సమావేశం అవుతూంది. పార్లమెంటు బుధవారం సమావేశమయి సూయజ్ విషయమయి రెండుగోష్ఠులు చర్చలు జరుపుతుంది.

ఫ్రెంచి ప్రధాని బూకరింపులు

నార్మండీ, సెప్టెంబరు 9

మెంజీస్‌కమిటీ ప్రతిపాదనలనుఅధ్యక్షుడు నాజర్ నిరాకరిస్తే చాల ప్రమాదపరిస్థితు లేర్పడు తాయని నేడిక్కడ ఫ్రెంచి ప్రధాని పైమాలే హెచ్చరించినట్లు సభలో హెచ్చరించారు.

'తొందర పడబోము'

ఫ్రెంచి విదేశాంగశాఖ కార్యదర్శి ప్రకటన

పారిస్, సెప్టెంబరు 9

మెంజీస్ కమిటి ప్రయత్నాలు విఫలమయినా ఫ్రాన్సు తొందర పడదనీ, లండన్ సమావేశ నిర్ణయాలు ప్రాతిపదికగా శాంతియుతపద్ధతికి దారితీసేటట్లు మరోసారి మరో సమావేశం జరుపుతే దానికి సిద్ధంగానే వున్నామనీ నేడు ఫ్రెంచి విదేశాంగశాఖ కార్యదర్శి మాస్ ఫారే ఇక్కడ అన్నారు.

తూర్పు బెంగాల్లో రాజకీయ ఖైదీల విడుదల

ఢాకా, సెప్టెంబరు 8

తూర్పు బెంగాల్లో అవామీలీగ్ నాయకుడు అతావుర్ రహ్మాన్‌ఖాన్ ప్రధానిగా కొత్తమంత్రివర్గం ఏర్పడడంతో 59 మంది రాజకీయ డిటెన్యూలను విడుదల చేశారు. విడుదలయిన వారిలో కందలకోలిది ప్రజలు పైలు సుమ్మంలోనే అఖండ స్వాగతమిచ్చి, ఊరేగింపుగా తీసుకు వెళ్లారు.

వైలీల విడుదలకు ముందు కొత్త ప్రధానీ, మరికొందరు మంత్రులూ పైలుకి వెళ్లి, వైలీతో మాట్లాడారు.

యింకా మరో పదకొండుమంది డిటెన్యూల విడుదలకు కూడా ఉత్తరువులు జారీఅయాయి.

మరో పదమూడుమంది రాజకీయ కార్యకర్తలపై కొనుకటి ప్రభుత్వం విధించిన నిర్బంధాలను రద్దు చేశారు.

మరొక తీర్మానం చేశారు.

సభలో శ్రీ ఇందులాల్ యాగ్నిక్ మాట్లాడుతూ మహాగుజరాత్ ఉద్యమాన్ని గ్రామగ్రామానికి వ్యాపింపజేయాలని ఉద్బోధించారు.

విద్యార్థి నాయకుడైన శ్రీ హరిహార్ కంభోజా మాట్లాడుతూ, విద్యార్థులు "మహాగుజరాత్ జనతాపరిషత్" యొక్క నాయకత్వాన్ని అంగీకరిస్తున్నారని తెలియజేశారు. అభిప్రాయ భేదాలను విస్మరించి నాయకులు ఉద్యమాన్ని నడపాలని విజ్ఞప్తి చేయగా పరిషత్ యిచ్చే కార్యక్రమాన్ని అమలు జరపడానికి విద్యార్థులు సిద్ధపడతారన్నారు.

శ్రీ రతిలాల్ పటేల్ మాట్లాడుతూ క్రమశిక్షణతో ఉద్యమాన్ని ఇప్పటివరకూ నిర్వహించినందుకు విద్యార్థులను అభినందించారు.

మహాగుజరాత్ సాధనకు ఐక్యసంస్థ నిర్మాణం

"మహాగుజరాత్ జనతాపరిషత్" ఏర్పడిందని శ్రీ ఇందులాల్ యాగ్నిక్ ప్రకటన

అహమ్మదాబాద్, సెప్టెంబరు 8

ప్రత్యేక మహాగుజరాత్ రాష్ట్రంకోసం ఆందోళన కొనసాగించడానికి మహాగుజరాత్ ఉద్యమనాయకులంతా కలసి పార్టీలకు అతీతంగా వుండే "మహాగుజరాత్ జనతా పరిషత్" అనే పేరుతో ఒక సంస్థను ఏర్పరచడానికి నిశ్చయించారు.

ఈ విషయాన్ని నేడు సాయంత్రం యిక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రఖ్యాతి కిసాన్ నాయకుడు శ్రీ ఇందులాల్ యాగ్నిక్ ప్రకటించారు.

శ్రీ యాగ్నిక్ అంతకుముందు మహాగుజరాత్ నాగరిక పరిషత్, మహాగుజరాత్ విద్యార్థి సమితి నాయకులతో కొత్త సంస్థ నిర్మాణాన్ని గురించి సంప్రతింపులు జరిపారు.

అమరవీరులదినోత్సవ సందర్భంలో ఈ బహిరంగసభలో శ్రీ ఇందూలాల్ యాగ్నిక్ ప్రసంగిస్తూ మహాగుజరాత్ ఉద్యమ నాయకులంతా కలసి నూతన సంస్థ నిర్మాణానికి నిర్ణయించారని తెలిపారు. ఈ పరిషత్ ఉద్యమ నిర్వహణకు కేంద్ర సంస్థగా పనిచేస్తుందన్నారు.

సభలో మహాగుజరాత్ విద్యార్థి సమితి నాయకులు మాట్లాడుతూ మహాగుజరాత్ సాధనకోసం జరిగే ఉద్యమానికి విద్యార్థులు సహాయపడుతూ వుండాలని విజ్ఞప్తిచేశారు.

ఉపన్యాసాలకు ముందు సభలో వున్న వేలాది ప్రజలు నిలుచుని ఉద్యమంలో ఆహుతి అయిన అమర వీరులకు జోహార్లు సమర్పించారు. మహాగుజరాత్ రాష్ట్రాన్ని సాధించేవరకూ విశ్రమించేది లేదని శపథం తీసుకొన్నారు.

ప్రిసిడెన్షియల్ డిటెన్యూస్ సత్యాగ్రహం క్రింద యిద్దరు విద్యార్థి నాయకులను అరెస్టు చేసినందుకు ప్రభుత్వాన్ని ఖండిస్తూ సభలో తీర్మానం చేశారు.

బొంబాయి స్వభాషారాష్ట్రాన్ని వ్యతిరేకించడానికి అహింసాయితమైన తిరుగుబాటుకు ప్రజలు సంసిద్ధం చేయాలనీ, స్వభాషారాష్ట్రానికోసం ఎన్నికల్లో ఓడించాలనీ కోరుతూ సభలో తీర్మానం చేశారు.

సభలో శ్రీ ఇందులాల్ యాగ్నిక్ మాట్లాడుతూ మహాగుజరాత్ ఉద్యమాన్ని గ్రామగ్రామానికి వ్యాపింపజేయాలని ఉద్బోధించారు.

విద్యార్థి నాయకుడైన శ్రీ హరిహార్ కంభోజా మాట్లాడుతూ, విద్యార్థులు "మహాగుజరాత్ జనతాపరిషత్" యొక్క నాయకత్వాన్ని అంగీకరిస్తున్నారని తెలియజేశారు. అభిప్రాయ భేదాలను విస్మరించి నాయకులు ఉద్యమాన్ని నడపాలని విజ్ఞప్తి చేయగా పరిషత్ యిచ్చే కార్యక్రమాన్ని అమలు జరపడానికి విద్యార్థులు సిద్ధపడతారన్నారు.

శ్రీ రతిలాల్ పటేల్ మాట్లాడుతూ క్రమశిక్షణతో ఉద్యమాన్ని ఇప్పటివరకూ నిర్వహించినందుకు విద్యార్థులను అభినందించారు.

ఫ్రెంచి ప్రధాని లండన్ పయనం

బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రతింపులకు

పారిస్, సెప్టెంబరు 9

ఫ్రెంచిప్రధాని పైమాలే, విదేశాంగమంత్రి పినేలు ఈనెల 10వ తేదీ నాడు లండన్ వెళ్తున్నారు. బ్రిటిష్ ప్రభుత్వపు ఆహ్వానంపై, సూయెజ్ సమస్య గురించి సమాలోచనలకు వారు వెళ్తున్నారని ఇక్కడి బ్రిటిష్ రాయబార కార్యాలయంవారు ప్రకటించారు.

ప్రస్తుతం కైరోలో నాజర్‌తో చర్చలు సాగిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మెంజీస్‌కూడా ఆ సమయానికి లండను రాగలరని అనుకుంటున్నట్లు కూడా బ్రిటిష్ రాయబార కార్యాలయంవారు తెలిపారు.

ఆస్ట్రేలియాలో గైమాలే

ఫ్రెంచి ప్రధాని పైమాలే నిన్న ఆస్ట్రేలియా వెళ్లారు. ఆయన కక్కడ 24 గంటలు మాత్రమే ఉంటారు. ఆస్ట్రేలియాలో ఆయన రాకసందర్భంలో విపరీతమయిన సైనిక బందోబస్తు జరిగింది. చివరకు పత్రికా విలేఖరులను, ఫోటోగ్రాఫర్లను కూడా ఆయన దరిదాపులకు రానివ్వలేదు.

కొత్త పైలట్ల సమీకరణ

పోర్ట్‌సెడ్, సెప్టెంబరు 9

కొత్తగా ఏర్పడిన సూయెజ్ కాలువ కంపెనీ కొత్త పైలట్లను 58 మందిని పనిలోకి తీసుకొన్నదనీ, వారిలో 47 మంది ఈజిప్టువాళ్ళు, 5 మంది గ్రీకులు, ఒకరు ఇటలీ వాడూ నని నేడు అధికారయుతంగా ప్రకటించబడింది.

వీరిలో కొందరిని పోర్ట్‌సెడ్‌లో, కొందరిని సూయెజ్‌లో మరి కొందరిని ఇస్మాలియాలోనూ వుంచి మూడు నెలల శిక్షణనిస్తారు. అప్పుడుగాని కాలువ మీద పనులకు నియమించరు.

మెంజీస్ వ్యాఖ్య

1వ పేజీ తరువాయి

ప్రతిపాదనలను తమరు అంగీకరించలేకున్నారని అర్థం చేసుకొంటున్నాం.

ఈ అభిప్రాయం సరయినదో కాదో తెలుపవలసిందనీ, సరయినదే అయితే ఆఖరు పర్యాయం దర్శనం ఇప్పించవలసిందనీ మెంజీస్ కమిటీ వ్రాసింది.

ఆలేఖకు సమాధానంగా అధ్యక్షుడు నాజర్ ఇల్లా వ్రాశారు:

"సూయెజ్ కాలువను అంతర్జాతీయాధికారంలో పెట్టాలని 18 దేశాల వారు చేసిన ప్రతిపాదనకన్న ఈజిప్టు ప్రజలను కోపావేశపరచకుండా కీయగలవు కొరకుతుండదు.

నిష్పక్షపాతంగా పరిశీలించినవారెవ్వరైనా సరే ఆ ప్రతిపాదనలు సూయెజ్‌ను ఈజిప్టు చేతినుంచి లాక్కుని, ఇతరులకు అప్పచెప్పడం కోసమే వుద్దేశించబడినాయని గ్రహిస్తారు.

అటువంటి పద్ధతుల వలన లాభం లేదు. అవి ఘర్షణలు, దురభిప్రాయాలు, నిరంతర పోరాటాలకు కారణం అవుతాయి. పేచీలకుమూలం అవుతాయి.

మా ప్రభుత్వం వుద్దేశాలేమిటో మళ్లీ స్పష్టంగా చెప్తుతున్నా.

1. సూయెజ్‌గుండా ప్రయాణానికి స్వేచ్ఛ వుంటుంది. దారు వీరని లేకుండా క్షేమంగా వుపయోగించుకోవచ్చు.

2. భవిష్యత్తులోనౌకాయానంలో వచ్చే అభివృద్ధి అవసరాలను బట్టి సూయెజ్ కాలువను అభివృద్ధి పరుస్తాం.

3. సుంకాలూ, పరూళ్ళు సరిసమానంగానూ, న్యాయంగా నూ వుంటాయి.

4. సూయెజ్ కాలువ పనిలో సాంకేతికమైన సేవ్వు.

సూయెజ్ కాలువకు అవిఘ్నంగా రాజకీయాల తాకిడి తప్పుతుందనీ, దేశాలమధ్య ఘర్షణలకు కారణంగాక అన్నిదేశాల పరస్పర లాభంకోసం, సహకారంకోసం వినియోగపడుతుందని మా ఆశ."

లక్ష్మీదేవిపేట రైతులపై భూస్వామిచే కాల్పులు

చాలామంది రైతులకు గాయాలు

వరంగల్, సెప్టెంబరు 10

ములుగు తాలూకాలోని పెద్ద భూస్వాములలో ఒకరయిన చక్రవర్తి నిన్న కొందరు గూండాలను తీసుకొని లక్ష్మీదేవిపేటలో పంటకాలవ మరమ్మతు చేసుకొంటున్న రైతులపై తుపాకులు కాల్చారు. ఆ కాల్పుల ఫలితంగా చాలమంది రైతులు గాయపడ్డారు.

లక్ష్మీదేవి పేటలోని చక్రవర్తి తాలూకు భూములమీద కౌలుదారి చట్టం రిట్ (ఇ) పెట్టిన ప్రకారం కౌలుదార్లకు పట్టా హక్కులు దొరికాయి. చేసిన వారిని బేదఖల్ చేయడానికై చక్రవర్తి ప్రయత్నాలు విఫలమైనాయి. ఆ కసితో చక్రవర్తి సాయుధ గూండాలను తీసుకొని మాట్లు మరమ్మతు చేసుకొంటున్న రైతులపై దాడిచేసి కాల్పులు కాల్చారు. (వి వి)

కార్మిక భీమాచట్టం

మరికొన్ని పరిశ్రమలకు వర్తింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

కార్మిక భీమా చట్టాన్ని భారీ రసాయనాలకు పరిశ్రమ, తేలికి రసాయన పరిశ్రమ, నీలిమందు, లక్క, తినడానికి వినియోగించని నూనెల పరిశ్రమలకు వర్తింపజేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

తూర్పు పాకిస్తాన్ శాసనసభ

సెప్టెంబరు 17 న సమావేశం

ఢాకా, సెప్టెంబరు, 9

తూర్పు పాకిస్తాన్ శాసనసభను సెప్టెంబరు 17 వ సమావేశపరచడానికై గవర్నర్ ఎ. కె. ఫజులుల్‌హక్ నేడు ప్రకటించారు.

ముఖ్యమంత్రి రహిమాన్‌ఖాన్ శాసనసభను సమావేశపరచాలని కోరారు.

ఆయుధ సేకరణకై అమిత ధనవ్యయం

అమెరికా సెనేట్ కమిటీ నివేదిక

వాషింగ్టన్, సెప్టెంబరు 9